

కరకగూడెం మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పిఓ ప్రతీక్ జైన్ (వార్త 13లో)

మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
శనివారం | 14 | అక్టోబర్ | 2023 | పేజీలు : 14



# సీఎం సభ ఏర్పాట్లు షురూ...

- భారీ జన సమీకరణకు యత్నాలు
- తొలుత ఐదు నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం
- మిగతా వాటిలో మరో విడతలో ఉండే అవకాశం
- ఉమ్మడి జిల్లాపై పాగా వేయడమే లక్ష్యంగా పావులు

**ఖమ్మం, అక్టోబర్ 13(మనం బ్యూరో):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో సిఎం పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ నేతలు ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ మేరకు కూసుమంచి మండలం జీళ్ల చెర్వు, ఇల్లందులో, కల్లూరులో సిఎం సభా ఏర్పాట్లను పార్టీ నేతలు పరిశీలించారు. ఈసారి ఎలాగైనా ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లోనూ పాగా వేసేందుకు సిఎం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల కోడ్ రాకముందే మంత్రి కేటీఆర్ ఖమ్మం, సత్తుపల్లి సభల్లో ప్రసగించి ప్రచారం ప్రారంభించారు. ఇప్పుడు సిఎం టూర్ ఖరారైంది.

**సిఎం పర్యటన వివరాలు...**

ఈ నెల 27న పాలేరు నియోజకవర్గంలో సిఎం సభ జరుగనుంది. ఈ మేరకు కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సభా స్థలిని 2లో..

# నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల
- 5 నియోజకవర్గాల్లో 1095 పోలింగ్ కేంద్రాలు
- మొత్తం 945094 మంది ఓటర్లు
- 461315 మంది మహిళా ఓటర్లు; 483741 మంది పురుష ఓటర్లు
- 43 మంది ఎన్ ఆర్ ఐలు 731 మంది సర్వీస్ ఓటర్లు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 13 (మనంప్రతినిధి) :** రాష్ట్రంలో నవంబరు 30 న జరుగనున్న శాసనసభ ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికలు నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక , ఇల్లందు , కొత్తగూడెం , అశ్వారావుపేట మరియు భద్రాచలం నియోజకవర్గాల్లో 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు . ఐదు నియోజకవర్గాల పరిధిలో 945094 మంది ఓటర్లున్నారు . వీరిలో 461315 మంది మహిళా ఓటర్లు , 483741 మంది పురుషులు , 38 మంది ట్రాన్స్ జండర్లు , 43 మంది ఎన్ ఆర్ ఐలు , 731 మంది సర్వీస్ ఓటర్లు , 14930 మంది దివ్యాంగ ఓటర్లు , 18-19 సంవత్సరాల వయస్సున్న యువ ఓటర్లు 22096 మంది , 80 సంవత్సరాలు పైబడిన 13082 మంది వయోవృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు . ఎన్నికలు సజావుగా , నిష్పక్షపాతంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు .

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు , పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు . ఈ నెల 31 వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన వారులెవరైనా ఓటుహక్కు నమోదు చేసుకోకపోతే అలాంటి వారు నమోదుకు అవకాశం ఉన్నదని , తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు . పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆరోగ్యం సహకరించని దివ్యాంగులు , 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు , ఆరోగ్యం సహకరించక మంచానికే పరిమితమైన వారి కోసం ఫారం 12 డి ద్వారా ఇంటి నుండే ఓటుహక్కు వినియోగానికి అంగీకార పత్రాన్ని తీసుకుంటున్నట్లు చెప్పారు . అలా నమోదు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇంటి నుండి ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రచార 2లో..



# ముక్కోటికి ముహూర్తం ఖరారు

## డిసెంబర్ 22న తెప్పోత్సవం.. 23 న వైకుంఠ ద్వార దర్శనం
## ఈ నెల 15 నుండి రామాలయంలో శరన్నవ రాత్రోత్సవాలు

**భద్రాచలం, అక్టోబర్ 13( మనం న్యూస్):** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామ నవమి తర్వాత అతిపెద్ద వేడుక ముక్కోటి ఏకాదశి. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు డిసెంబర్ 13 వ తేది నుండి 2024 జనవరి 2 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వైదిక కమిటీ స్థలసాయి, రామం, ఈ ఓ రమాదేవి తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణం లోని చిత్ర కూట మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, డిసెంబర్ 13 నుండి పగల్ పత్తు ఉత్సవాలలో భాగంగా శ్రీ స్వామి వారి అవతారాలు ప్రారంభం అవుతాయని, 22న స్వామివారికి పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం జరుగుతుందని, 23 తెల్లవారు జామున ఉత్తర ద్వార దర్శనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి నుండి రాపత్తు ఉత్సవాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 2024 జనవరి 3 నుండి 5 వరకు విలాసోత్సవములు, 8వ తేది 2లో..

# కాంగ్రెస్ నాయకుల ఐక్యతారాగం

**– టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకోవాలని నిర్ణయం**

**– కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డా**





**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 13 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యతా రాగాన్ని అందుకున్నారు. కొత్తగూడెం పట్టణం సూర్య ప్యాలెస్ హోటల్లో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎటువంటి వర్గవిభేదాలు లేవు, అందరం కలిసికట్టుగా గెలుపు దిశగా పని చేస్తామని, రాష్ట్ర టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, రాయల శాంతయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేదిలతో పాటు పార్టీ మండలాధ్యక్షులు, వివిధ విభాగాలకు చెందిన నాయకులు ముక్తకంఠంతో నినదించారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, మాజీ ఎం ఎల్ సి పోట్ల నాగేశ్వరరావు, ఊకంటి గోపాలరావులతో పాటు మరికొందరు వారి వారి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు ఎవరికివారుగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, ఇప్పటి వరకు ఎవరికివారుగా పార్టీ కార్యక్రమాలు చేసుకున్న నాయకులంతా ఏకతాటి పైకి రావడం గమనార్హం.త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కొత్తగూడెం నియోజకవర్గ టికెట్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎవరికీ కేటాయించినా వారికి సంపూర్ణ మద్దతు ఇస్తామని, అధిష్ఠానం నిర్ణయం మేరకు అందరం కలిసి పార్టీ అభ్యర్థిని గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని నాయకులు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో వర్గావిభేదాలు లేవని, ఆశావహులున్నారని, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం టికెట్ కోసం ఎవరి ప్రయత్నం వారు చేసుకుంటున్నారని, అందులో తప్పేమీ లేదని, కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్య ధోరణి మిన్నగా ఉంటుందని, కానీ అధిష్ఠానం కొత్తగూడెం టికెట్ ఎవరికి కేటాయించినా అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి వివరించి ప్రజలను చైతన్య పరచడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, కెసిఆర్ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని ప్రజలు పడరని పాట్లు పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజాసంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా తెలియజేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలలో గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా సమర్పించాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జరీనా, పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, కొలిపాక సత్యనారాయణ, రామ లక్ష్మణ, మైనార్టీ చుంచుపల్లి మండలం మైనార్టీ అధ్యక్షులు పక్రోద్దిన్, పట్టణ మహిళ అధ్యక్షురాలు వాణి, చంద్రకళ, నాగేంద్ర త్రివేది, ఎండి ఖలీల్, దుర్గరాశి సతీష్, ఆయుబ్, గౌస్, రాము,పండు, కొమరెయ్య, మొద్దు శ్రీను, గడ్డిగుట్ట నరేష్, జక్కుల శ్రీనివాస్, పాంచాల నాగభూషణం, సిరంగి శ్రీను, ఖాదర్, గోరె బాబు,పెద్ద బాబు, కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ విశిష్టమైనది

**డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్. మాధవరావు**



**నేలకొండపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** తెలంగాణ పండుగలలో బతుకమ్మ పండుగ విశిష్టమైనదని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ మాధవరావు అన్నారు. శుక్రవారం బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జాతీయ సేవా పథకం, కల్చరల్ కమిటీ, మహిళా సాధికారత విభాగాల ఆధ్వర్యంలో కళాశాలలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మన రాష్ట్ర అధికార పండుగైన బతుకమ్మ పండుగ, పూలను పూజించే ఒక అపురూపమైన పండుగని, దీనికి చాలా చారిత్రక ప్రాధాన్యం ఉన్నదని, ఈ పండుగ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందన్నారు. బతుకమ్మ సంబురాలలో భాగంగా విద్యార్థినులు పలు రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి కళాశాల ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ సంబురంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.కవిత, కల్చరల్ కమిటీ కన్వీనర్ ఆర్.కోటమ్మ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ పి.అనిత, అధ్యాపకులు సి.హెచ్ .శ్రీనివాస్, జానకి రామారావు, మాధవి, డాక్టర్ బి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్, డాక్టర్. ఆర్. వెంకట్రాజం కోటేశ్వరరావు,అప్పారావు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం సభ ఏర్పాట్లు షురూ..

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ నేతలు పరిశీలించారు. జిల్లాలో మొదటి సభ కావడంతో భారీగా జన సమీక రణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలేరుతో పాటు ఖమ్మం, అటు మహబూబా బాద్, ఇటు కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాల నుండి భారీగా జన సమీకరణ చేసేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. నవంబర్ 1న ఇల్లందు, సత్తుపల్లి నియోజకవర్గాల్లో సిఎం సభ జరుగనుంది. ఈ మేరకు గురువారమే ఇల్లందులో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్ఎ హరిప్రియ నాయక్, ఎంపీ కవిత సభా స్థలాన్ని పరిశీలించారు. సిఎం పర్యటనకు ముందే పార్టీలోని అసంతృ ప్తులను బుజ్జగిస్తున్నారు. అందులో భాగంగానే ఎంఎల్ఎపై తిరుగుబాటు బావుటా ఎగు రవేసిన మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటితో మంత్రి, ఎంపీ చర్చలు జరిపారు. అనంతరం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఆయన రాకను విభేదించిన కొంతమంది కౌన్సిలర్లు అక్కడి నుండి వెళ్లిపోయారు. మొత్తంగా ఇల్లందులో అసంతృప్తి జ్వాలలు చల్లారలేదు. నవంబర్ 5న కొత్తగూడెం, ఖమ్మంలో సిఎం సభ జరుగనుంది. మొత్తంగా పాలేరు, ఇల్లందు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఖమ్మం నియోజకవర్గాల గెలుపును కాంక్షిస్తూ సిఎం ప్రచారం నిర్వహించనున్నారు. రెండో దశలో మిగతా నియోజకవర్గాలలో సభ జరిపే ఆలోచనలు బిఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది.

**అన్ని స్థానాలపై గురి...**

2014, 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఒక్కో స్థానమే దక్కింది. ఈసారి పదికి పది స్థానాలు గెలిచేందుకు బిఆర్ఎస్ అధిష్ఠానం దృష్టిపెట్టింది. అందులో భాగంగానే సిఎం కెసిఆర్ ప్రచారానికి వస్తున్నారు. రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఫలితాలు నెగిటివ్‌గా వచ్చాయి. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో భాగంగా పలువురు ఎంఎల్ఏలు కారెక్కారు. ఇప్పుడు వారే అభ్యర్థుల య్యారు. వారిని గెలిపించుకునేందుకు సిఎం సర్వశక్తులూఒడ్డేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో మెజారిటీ స్థానాలు రాకపోనప్పటికీ జిల్లాకు భారీగానే నిధులొచ్చాయి. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. జరుగుతన్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూపి ఓట్లు అడుగుతున్న బిఆర్ఎస్ నేతలు ఈ సారి ఎన్నికల్లో ఎన్ని స్థానాల్లో గెలుస్తారనేది సిఎం సభల బట్టి తెలియనుంది.

## నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాల్లో కుల , మతాలకు భంగం వాటిల్లే ప్రచార కార్యక్రమాలు నియంత్రణకు అనుమతి లేనందున తప్పుడు , అసత్య ప్రచారాలను నియంత్రించేందుకు యంసియంసి కమిటీ పని చేస్తుంది . ప్రచారాలు , సభలు , సమావేశాలు , ర్యాలీలకు అనుమతి కోసం ' సువిధ ' ఆన్లైన్ యాప్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు . ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా పార్టీలు చేసే ప్రకటనలపై దృష్టిసారించి తగిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తుంది . జిల్లాలో గుర్తించిన 294 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం . వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నామని చెప్పారు . పోలింగ్ ప్రక్రియ పరిశీలనకు సూక్ష్మ పరిశీలకులను నియమిస్తున్నాం . ఆయా కేంద్రాల్లో భద్రతా సిబ్బందితో పాటు ఓటరు స్లిప్పులు జారీచేసే సమయంలో బీఎల్వోలు అప్రమత్తంగా విధులు నిర్వర్తించేలా చర్యలు చేపడుతున్నాం . ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రూ .50 వేల కన్నా ఎక్కువ నగదు పట్టుబడితే ముగ్గురు అధికారుల కమిటి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్న సొమ్మును బద్రపరుస్తున్నాం . సొమ్ము పక్కదారి పట్ట కుండా జిల్లా సహకార శాఖ అధికారి నోడల్ అధికారిగా డిఆర్డిఓ , ట్రెజరీ అధికారులు జిల్లా ' గ్రీవెన్స్ కమిటీ నిఘా ఉంటుంది . స్వాధీనం చేసుకున్న వస్తువులు , సొమ్ముపై విచారణ జరిపి చర్యలు తీసుకునే అధికారం కమిటీకి ఉంటుంది . ఎన్నికల్లో అక్రమాలను కట్టడి చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 2018 లో సి విజిల్ యాప్ అందుబాటులోకి తెచ్చింది . ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా , అక్రమాలకు పాల్పడినా యాప్ ద్వారా పిర్యాదు చేయుటపై ప్రచారం కల్పిస్తున్నాం . ఆండ్రాయిడ్ ఫోన్ నుండి యాప్ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం .

ఎక్కడైనా నగదు , మద్యం పంపిణీ చేసినట్లు కనిపించినా .. ఎన్నికల నియమావళిని అతిక్రమించినా అప్పటికపుడు తీసిన ఫొటో లేదా వీడియోను యాప్ ద్వారా పిర్యాదు చేయడానికి అవకాశం ఉంది . యాప్లో పోస్ట్ చేసిన వెంటనే ఆటో లోకేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ అధికారులు 100 నిమిషాల్లో చర్యలు చేపడతారు . 1950 కంట్రోల్ రూముకు వచ్చిన పిర్యాదులపై కూడా విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటారు . ఓటర్లను మభ్య పెట్టేందుకు డబ్బు , మద్యం పంపిణీని అరికట్టేందుకు 24 గంటల పాటు పనిచేసేలా పటిష్ఠ పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ , స్టాటిస్టిక్ సర్వలెన్స్ , వీడియో సర్వలెన్స్ బృందాలను ఏర్పాటు చేశాం . ఎవరైనా అభ్యర్థుల తరపున ఇతరులు ఓటర్లను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటాం . ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటింపుపై రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు.

## ముక్కోటికి ముహూర్తం ఖరారు

విశ్వరూప సేవ జరుగుతుందని పేర్కొన్నారు.

**అంగరంగ వైభవంగా శరన్నవ రాత్రి మహోత్సవాలు..**

.రామాలయంలో ఈ నెల 10 వ తేది నుండి 24 వ తేది వరకు శరన్నవ రాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఈ ఓ తెలిపారు. దీనిలో భాగంగా శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3.30 గంటల నుండి 4.30 వరకు అమ్మవారికి కుంకుమార్చన జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి రోజు శ్రీమద్రామాయణ పారాయణ జరుగుతుందని తెలిపారు.24వ తేది విజయ దశమి ని పురస్కరించుకొని దసరా మండపం వద్ద శ్రీ రామ లీలా మహోత్సవం జరప బడుతుందని పేర్కొన్నారు.

**28 న శబరి స్మృతి యాత్ర.....**

ఈ నెల 28 ఆశ్వ యుజ శుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని శబరి స్మృతి యాత్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఈ ఓ పేర్కొన్నారు. అదేరోజు పాక్షిక చంద్ర గ్రహణం కారణంగా ఆలయాన్ని సాయంత్రం 5 గంటలకే మూసివేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకే భక్తులకు దర్శన భాగ్యం ఉంటుందని అన్నారు.29 వ తేది ఆదివారం ఆలయ సంప్రోక్షణ కారణంగా స్వామివారి మూల వరుల అభిషేకానికి భక్తులకు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ, ఈ ఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సభను విజయవంతం చేయాలి

..మంత్రి సత్యవతి రాథోడ్

**ఇల్లందు అక్టోబర్ 13 (మనం న్యూస్):** నవంబర్ 1న ఇల్లందులో జరిగే సిఎం సభను జయప్రదం చేయాలని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిసత్యవతి రాథోడ్ కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎంఎల్ఏ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్ పార్టీకే ఉందని, తామంతా ఒక కుటుంబమేనని, చిన్న చిన్న మనస్పర్థలు సహజమని, వాటిని ఇప్పటికే పరిష్కరించుకున్నామని అన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకుందామన్నారు. కార్యకర్తలు పార్టీని కాపాడితే పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గౌరవ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని, వారి చేతులకు మనమంతా మరింత బలం కావాలని కోరారు. సీఎం కేసీఆర్ పాలనా దక్షత, ప్రజా రంజక పాలన ముందు స్వార్థ శక్తులు, విపక్షాల కుట్రలు ఫలించవన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజలల్లోకి తీసుకువెళ్లాలిలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక సీతమ్మసాగర్ ప్రాజెక్టుతో ఇల్లందు నియోజకవర్గానికి మరింత ప్రయోజనం చేకూరనుంది..ఇక ఇల్లందులో ఒక్క ఎకరం బీడు లేకుండా రైతులు రెండు పంటలుపండించుకుంటారని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక అతి గతి పాలన లేని పార్టీకి అధ్యక్షుడిగా ఉండి, అప్పుడే సీఎం అయిపోయినట్టు ఊహించుకొని బెదిరింపులకు బ్లాక్ మేయిల్ లకు దిగుతున్నాడని విమర్శించారు. పొన్నాల లక్ష్మయ్య వంటి సీనియర్ నాయకులకు రేవంత్ రెడ్డి పాలనపై విశ్వాసం లేదని, మరి ఈ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఎలా నమ్ముతారని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను అడ్డుకొని ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా బీజేపీ చేసిందన్నారు. ఉక్కు పరిశ్రమను



కాంగ్రెస్ ద్రోహులు వైజాగ్ తరలించాలని చూశారన్నారు. ఇల్లందులో హరిప్రియ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, గ్రంధాల సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, అన్ని మండలల జెడ్పిటిసిలు,పార్టీ అధ్యక్షులు, , ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటీసీలు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరు
మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి
బూత్ కమిటీ సభ్యులతో బాణోత్ మదన్ లాల్

**వైరా, అక్టోబర్ 13(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టడం ఖాయం అని, బిఆర్ఎస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైరా మాజీ శాసనసభ్యులు భానోత్ మదన్ లాల్ అన్నారు. శుక్రవారం వైరా లో పరుచూరి గార్డెన్ లో మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దేల రవి అధ్యక్షతన జరిగిన వైరా మండల, మున్సిపాలిటీ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులకు విధివిధానాలపై ప్రతి ఒక్క సభ్యుడు అనుసరించలసిన విధానాల గురించి మదన్ లాల్ తెలిపారు. వైరా నియోజకవర్గంలో మీకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించండి, నేను మీలో ఒకడిగా మీ కుటుంబ సభ్యులుగా ఉంటాను, ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటూ ఎప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. అందరం కలిసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు అవుదామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని చూస్తున్నారని ,కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదు, ఏమి చేద్దామని మళ్లీ ముందుకు వచ్చేది కూడా ప్రజలకు అర్థం కాని పరిస్థితి, గ్యారంటీ లేని వారు చెప్పే మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయిందని తెలిపారు. 60 రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేస్తే బీఆర్ఎస్ విజయం వైరా నియోజకవర్గంలో ఎవరు ఆపలేరని, ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన వార్డులో తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి కేసీఆర్ సంక్షేమం గురించి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణర్జునరావూ, జడ్పీటీసీ నంబురి కనకదుర్గ ,మార్కెట్ చైర్మన్ పసూపూలేటి మోహనరావు, డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,,కౌన్సిలర్లు చల్లాగుండ్ల నాగేశ్వరరావు, డాక్టర్ దారేల్లి కోటయ్య,



మాదినేని సునీత ప్రసాద్, తడికమళ్ళ నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, సాదం రామారావు, భట్ట భద్రయ్య, అమ్మక రామారావు, సొసైటీ డైరెక్ట్ దొంతేబోయన వెంకటేశ్వర్లు, బీఆర్‌యస్ మహిళ అధ్యక్షురాలు సక్కుబాయి, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, అప్పాం సురేష్, బీబా, మొరంపుడి ప్రసాద్, కీలరి శ్రీనివాస్ రావు, చింతనిప్పు మురళి, వనమా చిన్ని,మాదినేని ప్రసాద్,ఏదునూరి శ్రీనివాస్ రావు,మేడురి రామారావు, మరికంటి శివ,లగడపాటి ప్రభాకర్,మేదరమెట్ల రాము,,చల్లా సతీష్,ఎనుగంటి క్రిష్ణా,శివ,కామినేని శ్రీనివాస్ రావు ,దొంతేబోయన గోపి,అదురి ప్రేమ్ కుమార్, గుగులోత్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

..రాజకీయ పార్టీలకు అదనపు కలెక్టర్ సూచన

**ఖమ్మం, అక్టోబర్ 13(మనం బ్యూరో):** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకనుగుణంగా ప్రశాంత వాతావరణంలో శాసనసభ ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రచార సభల నిర్వహణ సమావేశాల అనుమతులు, నిబంధనలు ఇతర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని , ప్రతి అంశం ఎన్నికల నిబంధనలకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, నామినేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సీ–విజిల్, ఈ–సువిధ యాప్ లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ–సువిద యాప్ ద్వారా పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చని తెలిపారు. పొలిటికల్ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఎజెంట్ల వివరాలను సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు ఆయా కమిటిల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని నిబంధనలకు అనుగుణంగా రాజకీయపార్టీలు తమ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మాస్టర్ ట్రైనర్ కె.శ్రీరామ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, జిల్లా సహకార శాఖ అధికారి విజయకుమారి, బి.అర్.ఎస్.



పార్టీ ప్రతినిధి కె.ఉమాశంకర్, బి.జె.పి. పార్టి ప్రతినిధి గేంటెల విద్యాసాగర్, సి.పి.ఐ పార్టిప్రతినిధి పి.వెంకటరమణ రావు, ఐ.ఎన్.సి. పార్టి ప్రతినిధి వై.బలగంగాధర్ తిలక్, టి డి పి పార్టి ప్రతినిధి కె.కరుణాకర్, అమాఆద్మీ పార్టీ ప్రతినిధి ఎన్.తిరుమలరావు, కలెక్టరేట్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్గోపాల్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## సున్నం నాగమణి ఆధ్వర్యంలో గడపగడపకి అభయ హస్తం



**దమ్మపేట, అక్టోబర్ 13(మనం న్యూస్):** మండలంలోని ఆర్లపెంట గ్రామం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ అధ్యక్షతన టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ గ్యారంటీ కార్డులను గడపగడపకూ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కుఒక అవకాశం ఇవ్వాలని కోరారు. వృద్ధులకు,విద్యార్థులకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకాండగా ఉంటుందని, బీద, బడుగు బలహీన వర్గాలకు ఆపదలో ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పడంతో పాటు కార్డులు అందినట్లు గా రసీదులు తీసుకుంటున్నట్లు తెలియపరిచారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి జ్యోతి , కాకా నాగమణి, ఎస్కే సుకూర్, కొమరం ప్రసాద్, నాగ యశోద , పాంద్ర సోమమ్మ, ముత్తిని కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలకు అయిన బసప్ప క్యాంపు మండపం ముస్తాబు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 13 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ లో గల బసప్ప క్యాంపులో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా శనివారం సాయంత్రం నుండి జరగనున్నాయి. ఆదివారం ఉదయం 11 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం దసరా ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తులు పుర ప్రముఖులు గ్రామ ప్రజలు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకుని తీర్థ ప్రాసాదములు స్వీకరించి మమ్మల్ని ఆనందింపజేసీ మా ఉత్సవాలను విజయవంతం చేయడంలో మీరందరూ పాలుపంచుకోవాలని బసప్ప క్యాంపు ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## దశదినకర్మలకు హాజరైన..రేగా



**కరకగూడెం, అక్టోబర్ 13(మనం న్యూస్):** కరకగూడెం మండల సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమరం సత్యనారాయణ తల్లి సమ్మక్క ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి ఎంఎల్ఏ రేగా కాంతారావు వెళ్లి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె వి రామిరెడ్డి



**నేలకొండపల్లి, అక్టోబర్ 13(మనం న్యూస్):** దేశంలో మహిళలు దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, హింసను అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రధాని మోడీ 2వసారి అధికారం చేపట్టిన తర్వాత, దేశవ్యాప్తంగా మహిళల మీద, దళిత, గిరిజనుల మీద పెరుగుతున్న దాడులని అరికట్టాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరేందుకు చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని నాచేపల్లి గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా దేశంలో రోజురోజుకు పేదరికంలోకి జారిపోయే కుటుంబాల సంఖ్య భారీగా పెరిగిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా మహిళలు కుటుంబ పోషణ నిమిత్తం వివిధ రకాల పనుల పేరుతో ఇంటి నుండి బాహ్య ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారన్నారు. ఈ క్రమంలో వారిపై లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు, హింస పెరుగుతున్నాయన్నారు. ఇంటి నుండి పట్టణాలకు, నగరాలకు వలస వెళ్లిన కూలీలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని మండిపడ్డారు. వ్యవసాయ కూలీలు వలస వెళ్లకుండా ఎక్కడి వారికి అక్కడ పని కల్పించాలనే ఉద్దేశంతో గత పాలకులు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఏడాదికి సరిపడా 200 రోజుల పాటు పనులు కల్పించడంతో పాటు రోజువారి కూలీ 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న వ్యవసాయ కార్మికులందరికీ పని కల్పించడానికి సరిపడా నిధులు మంజూరులో, ప్రధాని మోడీ వైఫల్యం చెందారని విమర్శించారు. భూమిలేని నిరుపేదలుగా ఉన్న వారు ప్రధానంగా మహిళలు కుటుంబ భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి పేద కుటుంబానికి పని కల్పించాలంటే, బడ్జెట్లో కనీసం 2,60,000 వేలకోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తాళ్లపల్లి రమాదేవి, తాళ్లపల్లి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయరు ను సాగర్ జలాలతో నింపాలి

## ఆయకట్టు పరిధిలో ఉన్న 20 వేల ఎకరాల పంటను కాపాడాలి
## తెలంగాణ రైతు సంఘం బృందం రిజర్వాయర్ వద్ద నిరసన
## 13 అడుగులు క్రిందికి పడిపోయిన నీటి నిల్వ సామర్థ్యం



**వైరాటౌన్, అక్టోబర్ 13(మనం న్యూస్):** వైరా రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 13 అడుగులు క్రిందికి పడిపోయిన నేపథ్యంలో వెంటనే సాగర్ జలాలతో రిజర్వాయర్ నింపి ఆయకట్టు పరిధిలో సాగు చేసిన 20,000 ఎకరాల సాగు పంటలను కాపాడాలని, జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం బృందం రిజర్వాయర్ నీటి సామర్థ్యాన్ని ఆయకట్టు పరిధిలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి అవసరాల కోసం సాగర్ జలాలతో వైరా రిజర్వాయర్ ను ఎప్పటికప్పుడు నింపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పుడు విడుదల చేసిన సాగర్ జలాల తో వైరా రిజర్వాయర్ ను ఒక టీఎంసీ నీటి మళ్లింపు ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాపల్లి, పాలడుగు, గరికపాడు గ్రామాల్లో చివరి ఆయకట్టుకు సాగునీరు సకాలంలో అందక ఎండిపోతున్న దశలో ఉన్నాయన్నారు. అక్టోబర్ నుంచి నవంబర్ చివరి వరకు వరి పొట్ట దశ, ఈన దశలో ఉంటుందని, మరోవైపు ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పంటలకు సాగునీరు ఎక్కువగా అవసరమైన వాతావరణ పరిస్థితుల్లో సాగర్ జలాలు వైరా రిజర్వాయర్ కు వెంటనే విడుదల చేయాలని కోరారు. రెండు మూడు రోజులు తర్వాత పంట కాలువలు కు సమృద్ధిగా నీరు అందే పరిస్థితి లేదని, పూర్తి స్థాయిలో కాలువలు నీరు అందకపోతే చివరి ఆయకట్టు కు సాగు నీరు అందించడం సాధ్యం కాదని అన్నారు. రైతులు నష్టపోకుండా రిజర్వాయర్ ను సాగర్ జలాలు తో నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి నర్సయ్య, గొల్లపూడి ప్రకాశరావు, మాడపాటి మల్లికార్జున్, కామినేని రవి, సామినేని గోవిందరావు, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు, మోదుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి పిఎస్ఆర్ ట్రస్టు చేయూత



**వైరా టౌన్, అక్టోబర్ 13(మనం న్యూస్):** విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తూ ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ఆర్థిక చేయూతనిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు మరో విద్యార్థికి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థిక సాయం అందించింది. శుక్రవారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో తెలగారపు రామకృష్ణ ఎంసిఏ విద్యను అభ్యసిస్తుండగా ఆయనకు రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో పిఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి విద్యను మధ్యలో వదిలి వేయరాదన్న లక్ష్యలతో ట్రస్టును నెలకొల్పడం జరిగిందన్నారు. విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించడం, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి ఆర్థిక దన్నుగా నిలవడం ప్రధాన ఎజెండాగా ట్రస్టు పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారై ఉత్తమ ప్రతిభ కనబర్చినప్పటికీ ఆర్థిక స్థాయి లేక ఇబ్బందులు పడే వారికి ప్రాధాన్యత నిస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు. ప్రిన్సిపాల్ సత్యానారాయణ మాట్లాడుతూ విద్యా దానం మహా దానం అని నానుడి అందరికి తెలిసిందేనని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పిఎస్ఆర్ ట్రస్టు చేయూతగా ఉండటం అభినందించదగ్గ విషయమన్నారు. గడచిన రెండేళ్లు కాలంలో ట్రస్టు అందించిన ఆర్థిక సహాయాన్ని పరిశీలిస్తే ఎంతో ఉన్నత లక్ష్యాలతో పని చేస్తున్నట్లు అవగతమవుతుందని ఇటువంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంచి చేస్తున్న సంస్థలకు ప్రజలు, ఉద్యోగులు, మేధావులు : మద్దతు అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమలలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. మాధవరావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ మల్లీశ్వరి, అధ్యాపకులు వీరభద్రం, సురేష్, (యు. ఉమారాణి, బాబూరావు, శ్రీకాంత్, శ్రీ శ్రీనివాసరావు, మధు, రోషన్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
### ఓటర్ల మార్పులు చేర్పులపై ఆరా
### చెక్పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టాలని ఆదేశం



**నేలకొండపల్లి, అక్టోబర్ 13(మనం న్యూస్):** నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ప్రజల ఫిర్యాదులు, పరిష్కారాల వివరాల గురించి తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. నూతన ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులపై ఆరా తీశారు. అనంతరం రాష్ట్ర సరిహద్దు గ్రామాలు అప్పలనరసింహపురం, కట్టుకాచారం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు మద్యం ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా విషయంలో చెక్పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ ఎస్ శ్వేత ఉన్నారు.

## సి విజిల్ యాప్పై అవగాహన పెంచుకోవాలి



**ఖమ్మం, అక్టోబర్ 13(మనం బ్యూరో):** ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సి విజిల్ యాప్పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని మాస్టర్ ట్రైనర్ కొండపల్లి శ్రీరామ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పాత్రికేయులకు సిబ్యూవిజిల్ యాప్పై అవగాహన కార్యమ్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో ఓటర్లను ప్రలోబాలకు గురిచేసే వారిపై సి విజిల్ యాప్లో ఫోటో లేదంటే వీడియో తీసి అక్కడ జరుగుతున్న అంశాన్ని తెలియచేయాలన్నారు. వెంటనే సమీపంలోని అధికారులు 100 నిమిషాల్లోనే సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఈ విషయాన్ని సమాచారం అందించిన వ్యక్తికి తీసుకున్న చర్యల గురించి తెలియచేస్తారన్నారు. సి విజిల్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవటంతో పాటు ప్రజలు, ఓటర్లు సైతం దీనిని డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి విజయనిర్మల, ఎన్నికల విభాగం అధికారులు రాంబాబు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన బాణోత్ మదన్ లాల్



**వైరా టౌన్, అక్టోబర్ 13(మనం న్యూస్):** వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ శుక్రవారం వైరా మున్సిపాలిటీలో పలువురు ని పరామర్శించారు. గండగల పాడు గ్రామానికి చెందిన దోంతేబోయన గోపి కుమారుడు వైరా సాకేత్ కృష్ణ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా పరుచూరి నాగమణి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ ఆశ జ్యోతి లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మేదరమెట్ల రాము కిలారు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలకు భారీ స్పందన

**అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు**
**ఎంపికలలో పాల్గొన్న 197మంది బాల బాలికలు**
**రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక**



**ఖమ్మం, అక్టోబర్ 13(మనం న్యూస్):** ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికలలో అత్యంత ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 25, 26 తేదీలలో సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికల కార్యక్రమంలో రాష్ట్ర అథ్లెటిక్స్ చీప్ కోచ్ మహమ్మద్ గౌస్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫిక్ అహ్మద్, కోశాధికారి సుధాకర్, నక్క వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, రవి, వెంకట్రావు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఎంపికైన క్రీడాకారులు వీరే..**

.మనుశ్రీ, వైశాలి, బిందుశ్రీ, మైథిలి, బిందు, నవ్యశ్రీ(ఖమ్మం), ఎ.నిష్మిత, శ్రావణి,( లంకపల్లి), ఉమా మహేశ్వరి (దానవాయి గూడెం), కృష్ణవేణి(ఉప్పల చలక),బిందు, నందిని,(కొమ్మినేపల్లి), సింధు ప్రియా (కల్లూరు), గోపీచంద్, వివేక్ చంద్ర, నరేందర్, ధనంజయ్ దర్గా, మస్తాన్, ముబీన్, ఆల్తాఫ్, వీరేందర్ ( ఖమ్మం), రాజీవ్ (బూడిదంపాడు), విక్రమ్(మేడేపల్లి), సాయి వర్ధన్ బాబు (బోనకల్), బాలు(గోవింద్రాల), సురేష్ (వైరా), వంశీ (కృష్ణాపురం).

# కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

**...ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ కైవసం ... జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య**



**ఇల్లందు, అక్టోబర్ 13 (మనం న్యూస్):** ఇల్లందు మండల పరిధిలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శుక్రవారం పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో తనదైన శైలిలో ప్రచారం చేశారు. అందులో భాగంగా ఇల్లందు మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీకి చెందిన నాలుగు వందల కుటుంబాలకు చెందిన వారు మండల మహిళా నాయకురాలు బానోత్ శారద ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ రైతు రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్రంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్ళిన ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్ళు ఉంటుందని అన్నారు. పేదవాని సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అదే విధంగా 2014లో తన హయాంలో 1500 కు పైగా డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం పూర్తి చేశామని, ఈ నాలుగున్నర ఏండ్లలో కనీసం పేదలకు పక్కాగృహాల ఊసే లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో ఉపాధిలేక యువతను కూలీలుగా మార్చారని, ఓవైపు రైతు బంధుఅంటూ మాయమాటలు చెబుతూ, మరోవైపు ఎరువులపై అధికబారం మోపుతున్నారని అధికార పార్టీపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిర్యుద్యోగ యువతతో పాటు,అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, పట్టణ,మండల ప్రధాన కార్యదర్శులు మహ్మద్ జాఫర్, అరెం కిరం,మాజీ మున్సిపల్ చైర్మన్ .అనసూర్య,సర్పంచులు పాయం లలిత,పాయం స్వాతి, కల్తీ పద్మ,తాటి చుక్కమ్మ,చాట్ల భాగ్యమ్మ,ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్,ఉప సర్పంచులు పోటు రవి,కుర్రా అరుణ,మహిళా నాయకురాళ్ళు బానోత్ శారద,నిర్మలా,పట్టణ, మండల ముఖ్య నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస్,తాటి బిక్షం, భింగి కృష్ణ,ముక్తి కృష్ణ,సువర్ణపాక సత్యనారాయణ,కోరం సురేందర్,గుగ్లోత్ ,నాగార్జున,వెంకట నారాయణ,సప్పిడి ప్రవీణ్,ఆముదాల ప్రసాద్,బక్కతట్ల వెంకన్న,శివరాత్రి ఎల్లయ్య,రావూరి సతీష్,ప్రసన్న కుమార్ యాదవ్, పాయం ఆంజనేయులు,బట్టు కోటేశ్వరరావు,భూక్యా దూప్ సింగ్, మూతి ముత్యాలు,కల్తీ స్వామి,లకావత్ సొవ్లా,మోకాళ్ళ వెంకటనారాయణ,బింగీ రాధా, గుగ్లోత్ బాలాజీ,అజ్మీరా సంపత్, జాటోత్ కుమార్,భూక్యా భానుప్రసాద్ ,లకావత్ సుదీర్,తదితరులుపాల్గొన్నారు.

**రెండో రోజు గడప గడపకూ కాంగ్రెస్**

టేకులపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీలోని రేగుల తండా,దాస్ తండా,మూడ్ తండా,పెద్దబజార్ లలో మండల పార్టీ అధ్యక్షుడు,స్థానిక సర్పంచ్, ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్,మాజీ అధ్యక్షులు గుండా నరసింహా రావు,బండ్ల శ్రీనివాస్,వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్,సర్పంచులు బోడా సరిత,కోరం ఉమా,బోడా నిరోశా,మోకాళ్ళ రమాదేవి, అజ్మీర బుజ్జి,యధల్లపల్లి బాబు, మాడె మధు,మాజీ సర్పంచులు ఇస్లావత్ పార్వతి, రెడ్యా నాయక్,ఎంపీటీసీలు బానోత్ సరోజిని,బానోత్ పూర్ణ,వార్డు మెంబర్ తాటి రవి,మాజీ మైనారిటీ అధ్యక్షుడు ఆఫ్రోజ్,కాంగ్రెస్ నాయకులు లునావత్ భద్రు,భూక్యా సరిరాం,భూక్యా ధర్మా,కిషన్, అజ్మీర శివ,మోకాళ్ళ పొషాలు,ఈది గణేష్,కోరం సురేందర్,మూడ్ సంజయ్,పూన్యా నాయక్,నర్సింగ్ లక్ష్మయ్య,భూక్యా రామ్ చందర్,లక్కినేని మురళి,మాలోత్ రాందాస్, సేవ్యా,సిర్రా, బోడ మంగీలాల్ నాయక్,భూక్యా సర్దార్,రావూరి సతీష్, మూడ్ పవన్,మూడ్ పవన్,మోకాళ్ళ సునీల్,బానోత్ రవి,గడ్డం మధు,బొడ్డు అశోక్,ధర్మా,రేఖా శివాజీ, దేగటి హరీష్,తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అమృత కలస యాత్ర

**ఖమ్మం, అక్టోబర్ 13(మనం న్యూస్):** స్థానిక ఎస్ఆర్ అండ్ బిజియన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మం ఎన్ఎస్ఎస్ విభాగం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ జకీరుల్లా ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా అమృత కలస యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎన్ శ్రీనివాసరావు, డాక్టర్ దడిగల శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## మదన్ గేలుపే ధ్యేయంగా పనిచేయాలి



**వైరా రూరల్, అక్టోబర్ 13(మనం న్యూస్):** వైరా మండలం గొల్లేనపాడు గ్రామంలో గురువారం రాత్రి బీఆర్యస్ జిల్లా నాయకులు కీలారి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బీఆర్ యస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమయంలో పెద్ద ఎత్తున బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గెలుపు ధ్యేయంగా అందరం కలిసి పని చేసి గ్రామంలో పెద్ద ఎత్తున బీఆర్ యస్ కు మేజర్టీ ఓట్ల వచ్చే విధంగా కృషి చేయాలి.ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తిరిగి వివరించాలి అని అన్నారు..ఈ కార్యక్రమంలో వెంపటి క్రిష్ణా,మడుపల్లి నాగేశ్వరరావు,జూజ్జురి వెంకట నారాయణ,నల్లమొతు లక్ష్మి నారాయణ,గజులపరుపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల లో పూల సింగిడి



**ఖమ్మం, అక్టోబర్ 13(మనం న్యూస్):** స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో శుక్రవారం మహిళా సాధికారత –తెలుగు సాహిత్య సాంస్క ృతిక విభాగాల సంయుక్తం ఆధ్వర్యంలో ముందస్తు తెలంగాణ పూలసింగిడి ని , విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మలను పేర్చి ఘనంగా ఆడి, పాడారు. నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జాకిరుల్లా మాట్లాడుతూ తెలంగాణ జీవనవిధానం లో భాగమే బతుకమ్మ ఉందని నేటి తరం విద్యార్థులు మన సంస్క ృతి సాంప్రదాయాలను మరిచిపోకూడదని తెలిపారు.కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.రమాసత్యవతి, మహిళా సాధికారత, సాహిత్య సాంస్క ృతిక విభాగాల కోఆర్డినేటర్లు డా.జె.అనురాధ,డా.లక్ష్మీకాంతం, మహిళా అధ్యాపకులు పి.అనురాధ, మేఘమాల,డి.సుజాత, అనితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పాటించాలి...

**–సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు**

**–సిఐ రాజగోపాల్**



**చర్ల , అక్టోబర్ 13 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని చర్ల సీఐ బి రాజగోపాల్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేయవద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం,అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు,కామెంట్స్,సోషల్ మీడియాలో పెట్టవద్దని సూచించారు.సోషల్ మీడియా లో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని,అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్స్ అప్ గ్రూప్స్ మెయింటైన్ చేస్తున్న అడ్మిన్ లే బాధ్యత వహించాలని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని తప్పుడు,రెచ్చగొట్టే ఆరోపణలు చేసిన,అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకుని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేస్తే, తగిన చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్ట్ ల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

# కేసిఆర్ పర్యటనకు సభాస్థలిని పరిశీలిస్తున్న సండ్ర

## బహిరంగ సభ ఏర్పాటులో ముమ్మరంగా బిఆర్ఎస్ శ్రేణులు





**కల్లూరు అక్టోబర్ 13 (మనం న్యూస్):** ఎన్నికల కోడ్ మ్రోగడంతో ప్రచారం ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పర్యటన ఖరారు చేశారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఆయన పర్యటించనున్నారు. ఇప్పటికే కెసిఆర్ పర్యటనను షెడ్యూల్ ప్రకటించటంతో బహిరంగసభకు కావలసిన సభాస్థలిని పరిశీలించే ప్రయత్నంలో బిఆర్ఎస్ ముఖ్యనేతలు నిమగ్నమయ్యారు. నవంబర్ ఒకటో తారీకు సత్తుపల్లి నియోజకవర్గంలో పర్యటన, కల్లూరులోని భారీ బహిరంగ సభ ఖరారు కావడంతో సత్తుపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కల్లూరు యన్ యస్ పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న మారుతి నగర్ లో సుమారు 50 ఎకరాల విస్తర్ణం గల స్థలాన్ని మండల బిఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాల పార్కింగ్, కేసిఆర్ హెలీఫ్యాడ్ కు సంబంధించిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్కినేని రఘు, కల్లూరు సొసైటీ అధ్యక్షులు సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్,జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, మండల బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, అజ్మీర జమలయ్య, ఏఎంసి చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, కంభంపాటి పుల్లాచారి, పసుపులేటి శ్రీనివాసరావు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు శీలంశెట్టి కిరణ్ కుమార్, బైర్ల కాంతారావు ,మాజీ ఎంపిటీసీ సభ్యులు బాలు, రాచమల్ల నాగేశ్వరరావు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ




**ఏన్కూరు, అక్టోబర్ 13(మనం న్యూస్):** ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మండల కేంద్రంలోని పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న చెక్ పోస్ట్ ను ఖమ్మం కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ కే ఆర్ కే. ప్రసాదరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ ఎస్ఐ బాదావత్ రవి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్లు, కంటైనర్ వాహనాలతో పాటు ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అదేవిధంగా వాహనదారులతో గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు. సరైన పత్రాలు, ఆధారాలు లేని నగదును వెంటనే సీజ్ చేయాలని తెలిపారు. ఏదైనా వాహనం ఆగకుండా వెళ్తున్నట్లయితే సరిహద్దు చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేయాలని, సమన్వయంతో చెక్ పోస్ట్ లను నిర్వహించాలన్నారు. బ్లాకోట్స్, పెట్రోలింగ్ ద్వారా కూడా వాహనాల తనిఖీ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసీపీ రెహమాన్, సిబ్బంది శంకర్, రవి, నరేష్ పాల్గొన్నారు.

# 15 నుండి పెద్దమ్మతల్లి ఆలయంలో దేవి నవరాత్రులు



**కారేపల్లి, అక్టోబరు 13 (మనం న్యూస్):** మండల కేంద్రమైన కారేపల్లి లో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుంచి దేవి నవరాత్రులు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు మండేపూడి శ్రీనివాసరావు తెలిపారు. దేవీ నవరాత్రులకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆలయ ఆవరణలో భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు అమ్మవారి నవరాత్రులు అత్యంత వైభవపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 24 తేదీ సాయంత్రం ఆలయంలో శమీ పూజ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పూజ నిర్వహించదలచిన వారు ఆలయంలో సంప్రదించాల ని కోరారు.

# మల్లారంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




**మధిర, అక్టోబర్ 13(మనం న్యూస్):**ఖమ్మం జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు మధిర మండల వైద్యాధికారి ప్రదీప్ శుక్రవారం మధిర మండల పరిధిలోని మల్లారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో హోరెత్తిన బతుకమ్మ సంబురం

### – బతుకమ్మ లతో కనువిందు చేసిన చిన్నారులు, టీచర్లు



**ఖమ్మం, అక్టోబర్ 13(మనం న్యూస్):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు హోరెత్తాయి. వివిధ రకాల పూలతో నేర్పుగా, ఓర్పు గా చిన్నారులు బతుకమ్మలను తయారు చేశారు. తాము తయారు చేసిన బతుకమ్మ లను పాఠశాల మైదానంలో వలయాకారం లోపల ఉంచి వలయాకారం చుట్టూ చప్పట్లు తాళాలతో, నృత్యాలు చేస్తూ వేడుకలను కనువిందు చేశారు. మహిళా ఉపాధ్యాయులు పెద్ద బతుకమ్మ లను తయారు చేసి బతుకమ్మ గేయాలతో హుషారెత్తించారు. బతుకమ్మ పాటలతో అందరూ శృతి కలుపుతూ బతుకమ్మ వేడుకలను హోరెత్తించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీకలని తెలిపారు. తరతరాలుగా మన గ్రామాలతో పాటు అన్ని ప్రాంతాల్లో ఉత్సవాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయన్నారు.ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమయ్యే వేడుకలు సద్దుల బతుకమ్మ తో ముగుస్తాయని , వేడుకలు మహిళందరిలో ఉత్సాహాన్ని నింపుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కందాళ గెలుపు నల్లేరు మీద నడకే

### బిఆర్ఎస్ యువజన నాయకుడు చామకూరి శరత్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 13 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గంలో కందాల ఉపేందర్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనని, ఆయన గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ మండల యువజన నాయకులు చామకూరి శరత్ తెలిపారు. శుక్రవారం పిండిప్రోలు గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారని, ప్రభుత్వ పరంగా కాకుండా తన వ్యక్తిగతంగా చనిపోయిన బాధిత కుటుంబాలకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబాలకు ఎంతో ఆర్థిక సాయం చేసి ఆదుకున్న ఘన చరిత్ర ఉందన్నారు. రాష్ట్రంలో కూడా మూడోసారి బిఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి చేసింది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. పోలీస్ కానిస్టేబుల్ కే ప్రిపేర్ అయ్యేవారికి కోచింగ్ సెంటర్లు పెట్టి ఉచితంగా మెటీరియల్సు అందించారని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని తన వంతు సహాయంగా అందించారన్నారు. యూత్ మొత్తం ఏకమై కందాల ఉపేందర్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ సురేష్



**ఎర్రుపాలెం, అక్టోబర్13 (మనం న్యూస్ ):** ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ఎస్ఐ ఎం.సురేష్ తెలిపారు. ఎర్రుపాలెం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు మండలం కావడంతో విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 50 వేలకు మించి నగదు తీసుకు వెళ్లేవారు అందుకు సంబంధించి సరైన ఆధారాలు చూపించాలని లేనిపక్షంలో అట్టి నగదును సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. అలాగే రాజకీయ పార్టీల నేతలు విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరాదన్నారు. సోషల్ మీడియాలో సైతం ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు.

# స్లాబ్ కల్వర్టు తోనే వరదనీటికీ శాశ్వత పరిష్కారం

-- ఆ దిశగానే నిర్మాణం చేయాలి



**కారేపల్లి రూరల్, అక్టోబరు 13 (మనం న్యూస్)ః** సీతారాంపురం నుండి లాల్ తండా, మోకాళ్ళ రామయ్య గుంపు గ్రామానికి వెళ్లే రహదారి మార్గం పైన ఉన్న ఎదుళ్ల వాగు పై స్లాబు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అప్పుడే వరద నీటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆ ప్రాంత గ్రామస్తులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో కల్వర్టు వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్ తో కలిసి గ్రామస్తులు కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్ మాట్లాడుతూ సుదిమళ్ళ చెరువులో అలుగుపడిన ఎదుళ్లవాగు సుదీర్ఘంగా ప్రయాణిస్తూ సీతారాంపురం గ్రామంలోని కల్వర్టు కింద నుంచి ప్రవహిస్తుందని, వర్షాకాలం వరదకు రోడ్డు కోతకు గురై ప్రతి సంవత్సరం తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం కలిగిన ఈ రహదారిపై కోటి 30 లక్షల వ్యయంతో ఒకటిన్నర కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణం పనులు ఇటీవల ప్రారంభమయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. అయితే పాత కల్వర్టు నిర్మాణ సమయంలో సిమెంటు పైపులు వేయడంతో వరద నీరు సరిగా వెళ్లక తరచు రోడ్డు కోతకు గురై, వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో సుమారు పది రోజులకు పైగా గ్రామాలకు రాకపోకలు సాగించడం ఆగిపోవడం పరిపాటిగా జరుగుతుందన్నారు. ఈ కల్వర్టు దాటుకొని లాల్ తండా, మోకాళ్ళ రామయ్య గుంపు ప్రజలు తమ గ్రామాలకి ప్రయాణాలు సాగిస్తే, సుమారు రెండువేల ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించి సీతారాంపురం, అనంతారం తండా, కొత్తూరు తండా తో పాటు పరిసర గ్రామాల రైతులు సైతం ఈ కల్వర్టు గుండానే ప్రయాణాలు సాగిస్తారని తెలిపారు. స్లాబ్ కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో వరద నీరు సులువుగా ప్రవహించి రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉంటుందని ఈ విధంగా నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుండ్ల జగన్నాథం, ఈసం రాములు, బలువురి వీరభద్రం, అజ్మీర బాబూలాల్, మోకాళ్ళ బాలకృష్ణ, మోకాళ్ళ రమేష్, మోకాళ్ళ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన రేషన్ డీలర్లు



**కల్లూరు, అక్టోబర్ 13 (మనం న్యూస్):** మండలంలో నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పులి సాంబశివుడును ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు, కల్లూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సింగిశాల ప్రసాద్ ఆధ్వర్యంలో మండల రేషన్ డీలర్లు శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల ఉపాధ్యక్షులు జంగా పద్మావతి, వెంకటేశ్వర రెడ్డి, పి రామారావు ,నాగేశ్వరరావు, వేలాద్రి ,వెంకన్న, తదితర డీలర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

... ప్రజలకు అండగా ఉంటాం ..పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 13 (మనం న్యూస్)ః** త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి ప్రధాన అనుచరుడు చావా శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని తిరుమలాయపాలెం, పాపాయిగూడెం, పిండిప్రోలు, కేశవపురం, పాతర్లపాడు, గోల్ తండా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను వారు పరామర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అన్ని విధాల సహాయ సహకారాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు 6 గ్యారెంటీ కార్డులు తక్షణమే అమలు చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో పదేళ్లుగా పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అనేక విధాలుగా మభ్యపెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫ్లమైందని వారు విమర్శించారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో దండుకున్న డబ్బులను ప్రజలు ప్రజలకు పంచిపెట్టి ఎన్నికల్లో గెలుపొందాలని ఎన్నో క్రియక్యులకు పాల్పడానికి వారు సిద్ధంగా ఉన్నారని వారిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోప్పుల అశోక్, జాల కిరణ్, ఇస్లావత్ ఎంటెక్ రవి ఇస్లావత్ నరేష్ ఫయాజ్ పోట్ల కిరణ్ దొడ్డ గురవయ్య షేక్ సైదులు రావూరి యాకోబ్ రావు చామకూరి శ్రీనివాస్ చామకూర్ నరసయ్య టెంక టి నాగేశ్వరరావు యన్నం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం

## ఇస్లావత్ ఎంటెక్ రవి



**తిరుమలాయపాలెం, జూలై 13(మనం న్యూస్) ః** రాను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో సాధించి విజయం సాధిస్తుందని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ ఎంటెక్ రవి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి విస్మరించారని విమర్శించారు. గత ఐదు సంవత్సరాల క్రితం రైతు రుణమాఫీ అని చెప్పి ఎన్నికల ముందే ప్రకటించి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని లేకుంటే తల నరుకుంటానని వాగ్దానం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు వాగ్దానం విస్మరించారని ఆయన ఆరోపించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు, బీసీ బందు పేరుతో వాగ్దానం చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒకటి రెండు మూడు సొప్పునిచ్చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేస్తామని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో అధికార ప్రభుత్వం ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# విశ్వశాంతి లో ఘనంగా ముందస్తు బతుకమ్మ, నవరాత్రుల వేడుకలు

## ముఖ్యఅతిథిగా ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి హాజరు



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 13(మనం న్యూస్):** పండుగలు మన సంస్క ృతి , సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను తెలియజేస్తాయని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అన్నారు. తెలంగాణ సంస్క ృతి, సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను తెలియజేసే పూల పండుగ బతుకమ్మ వేడుకలతో పాటు దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా అమ్మవారి దశావతా దశావతారాలకు సంబంధించిన ముందస్తు వేడుకలను విశ్వశాంతి విద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వివిధ రకాల పూలను సేకరించి వాటిని బతుకమ్మలుగా తీర్చిదిద్దారు. సాంప్రదాయ దుస్తులతో , బతుకమ్మ పాటలకు లయబద్ధంగా కోలాటం చేస్తూ , పాటలు పాడుతూ రంగురంగుల బతుకమ్మ చుట్టూ నృత్యం చేశారు. మన సంస్క ృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పకృతి పరవశించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి దశావతారాలు గురించి నిర్వహించిన నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను వివరించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థానికులకు అవకాశం కల్పించాలి

–రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి వినతి

**కారేపల్లి రూరల్, అక్టోబరు 13 (మనం న్యూస్)ః** వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలానికి చెందిన వ్యక్తిగా, వైరా నియోజకవర్గ భాజపా అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు సమర్పించానని స్థానికుడిగా ఉన్న తనకు అవకాశం కల్పించాలని కోరుతూ వైరా నియోజకవర్గ ఆశావాహుడు, జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్ శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతికి మండల నాయకులతో కలసి వినతి పత్రం అందజేశారు. గత జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసి 3000 ఓట్లతో మూడో స్థానంలో నిలిచానని, నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివాసి నాయకుడిగా, బిజెపి కార్యక్రమాలలో చురుకుగా పనిచేస్తూ ఉన్నానన్నారు. వైరా నియోజకవర్గంలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఇతర ప్రాంతాలకు చెందిన వారని, సింగరేణి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన స్థానికుడిగా ఉన్న తనకు నియోజకవర్గ అభ్యర్థిత్వం ఖరారు చేస్తే ఇతర మండలాలు సైతం మద్దతు తెలుపుతాయన్నారు. పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం పనిచేస్తూ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండపల్లి ప్రదీప్, మండల అధికార ప్రతినిధి తురక నారాయణ, ఈసాల రాంబాబు, కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శి కొల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్

## మృతుల కుటుంబాలకు పరామర్శ..

### –జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి



**దంతాలపల్లి, అక్టోబర్ 13 (మనంన్యూస్):** మండలం పెద్దాముప్పారం గ్రామంలో శుక్రవారం రోజు పొడిశెట్టి లింగయ్య,కొడుపుగంటి సోమయ్య అనారోగ్యం ఇద్దరు అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి పరామరిశంచారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలను ఓదార్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారి కుటుంబానికి బిఆర్ యస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత....

### విద్యుత్ ఏఈ నాగేంద్రబాబు

**గార్ల, అక్టోబర్ 13(మనం న్యూస్):** నేడు గార్ల సబ్ స్టేషన్ పరిధిలో గార్ల టౌన్ మర్రిగూడెం, పోచారం, రాంపురం ఫీడేర్ లలో మరమ్మత్తుల నిమిత్తం విధ్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విధ్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ ఏఈ నాగేంద్రబాబు శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. గార్ల విధ్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 7:00 గంటల నుండి 10:00 వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



**మహబూబాబాద్, అక్టోబర్ 13(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. మహారాష్ట్రలోని పండరీ పూర్కు చెందిన సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ 2015 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తెలంగాణ కేడర్కు చెందిన ఆయన మొదట భద్రాచలం ఏఎస్పీగా పని చేశారు. నాలుగేళ్లు ములుగు ఎస్పీగా విధులు నిర్వర్తించి జయశంకర్ – భూపాలపల్లి జిల్లాకు దాదాపు రెండేళ్లు ఇంచార్జీ ఎస్పీగా విధులు నిర్వహించారు.అనంతరం టి.ఎస్.అర్.టి.సి లో విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ గా తొమ్మిది నెలల కాలం పాటు విధులు నిర్వహించి ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

### ప్రజాస్వామిక దృక్పథం కలిగిన

# పౌరులే నిజమైన దేశభక్తులు

### –కెసిఆర్, మోడీల మాటల గారడీలకు మరోసారి మోసపోవద్దు

### –పి.వై.ఎల్. రాష్ట్ర 8వ మహాసభలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య






**మహబూబాబాద్, అక్టోబర్: 13 (మనం న్యూస్):** దేశంలో కుల,మతాలకతీతంగా , సమాజం పట్ల బాధ్యతయుతమైన ఆలోచనలతో , ప్రజాస్వామిక దృక్పథం కలిగిన పౌరులే నిజమైన దేశభక్తులని హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రగతిశీల యువజన సంఘం(పి.వై. ఎల్.) తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలో భాగంగా రెండవ రోజు ప్రతినిధుల సభ కొనసాగింది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ,నూతన భారతదేశ నిర్మాణానికి విద్యార్థి ,యువత శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించే ఆలోచనలు కలిగివుండటం చాలా కీలకమని తెలిపారు. దేశంలో ఒక్క రైల్వే రంగంలోనే 2 లక్షల74 వేల ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని , వివిధ రంగాల వారీగా 60 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటి భర్తీకిదేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాలు ప్రయత్నించకుండా విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశాభివృద్ధిలో విద్యారంగం కీలకమని అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యకు 25% బడ్జెట్లో నిధులు కేటాయిస్తే ,మనదేశంలో బిజెపి ప్రభుత్వం 4% శాతం మాత్రమే కేటాయింపులు చేయడం, కెసిఆర్ ప్రభుత్వం 6.5% మాత్రమే నిధులు కేటాయించడం చాలా దుర్మార్గమని ఆక్షేపించారు.అభివృద్ధి చెందిన దేశాలు యువతను శాస్త్ర సాంకేతిక రంగాల వైపు ప్రోత్సహిస్తుంటే, దేశంలోని యువతను కులం ,మతం, సనాతన ధర్మం అంటూ యువతను తిరోగమనం వైపు నెడుతూ విద్యార్థి యువత మెదళ్లను విషతుల్యం చేస్తున్నారని మండిపడ్డారు.పి.వై.ఎల్. రాష్ట్ర 8వ మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్, దేశంలో బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి, కొత్త హామీలను గుప్పిస్తూ ,అధికార పీఠం ఎక్కేందుకు మోడీ కెసిఆర్ లు మళ్లీ ప్రయత్నిస్తున్నారని, మోసపు హామీల సునామీలో యువత కొట్టుకుపోవద్దని మాటల గారడీలతో ప్రజలను బురిడీ కొట్టించడంలో పిట్టలదొరలను మించి పోయిన మోడీ, కేసీఆర్ లకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. సమాజ మార్పు కొరకు జరిగే ప్రజా పోరాటాల్లో యువత క్రీయాలక పాత్ర పోషించాలని కోరారు. దళిత గిరిజన ఆదివాసి అట్టడుగు ప్రజల సంక్షేమం కోసం, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రగతిశీల యువకులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ప్రతినిధుల సభ ప్రారంభానికి ముందు పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే. కాశీనాథ్ బిగి పిడికిలి జెండాను ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఎస్. ప్రదీప్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ప్రతినిధుల సభ అమరవీరులకు రెండు నిమిషాలు ఘనంగా నివాళులర్పించారు. మహాసభలో అరుణ్ అరుణోదయ కళాకారులు ఆలకించిన విప్లవ గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి.మహాసభలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రాజ్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఎన్ వి రాకేష్, వాంకుడోత్ అజయ్, పైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, ఇరుగు అనిల్, మరియు ప్రజా సంఘాల నాయకులు కొత్తపల్లి రవి ముంజంపల్లి వీరన్న, బిల్లా కంటి సూర్యం బండపల్లి వెంకటేశ్వర్లు ఉమ్మగాని సత్యం, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది.

# పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలుండాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, అక్టోబరు.13(మనం ప్రతినిధి):** పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు రెండు నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక వసతుల కల్పనపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని పట్టణ కేంద్రాలలో వివిధ మండలాలు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు భద్రతా సిబ్బందికి ఉద్యోగులకు అవసరమైన డ్రింకింగ్ వాటర్ విద్యుత్ సరఫరా ర్యాంపులు ఫర్నీచర్ టాయిలెట్స్ వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని పట్టణ కేంద్రాలలో మునిసిపల్ అధికారులు అవసరమైన వసతులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఏమేమి వసతులకు ఆస్కారం ఉందో నివేదికలు సమర్పించాలని అన్నారు.ర్యాంపుల విషయంలో ఎన్నికల కమిషన్ వారీ ఆదేశాల ప్రకారం ర్యాంపులు నిర్మించాలని పంచాయతీ ఇంజనీరింగ్ వారు వాటి ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ రమాదేవి,తొర్రూర్ ఆర్డీఓ నరసింహారావు, జిల్లా అధికారులు,మునిసిపల్ అధికారులు, వివిధ మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నమోదు పై విధి విధానాలు రూపొందించాలి**



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నమోదుపై విధి విధానాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లోని చాంబర్ లో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నమోదు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 13 వేల 216 ఓటర్లు ఉన్న పిడబ్ల్యూడి ఓట్లకు అదేవిధంగా 80 సంవత్సరాలకు పై బడి ఉన్న 6 వేల 594 వృద్ధుల ఓట్లకు ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలు సూచనలు పాటిస్తూ ఫార్మ్ 12డిని బి.ఎల్.ఓ ల ద్వారా పంపిణీ చేయుట జరుగుతుందని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా వీడియోగ్రఫీతో సేకరించుట జరుగుతుందని అన్నారు. వీటితో పాటు ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నమోదుపై విధి విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి,ఆర్డీవో నరసింహరావు,తహసీల్దార్ లు ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, డి.టి.గణేష్ పాల్గొన్నారు.

## సమత డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**తొర్రూర్, అక్టోబర్ 13(మనం న్యూస్):** పట్టణ కేంద్రానికి చెందిన సమతా డిగ్రీ పీజీ కళాశాలలో బతుకమ్మ ముందస్తు సంబరాలు అంబరా న్నంటాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోటా రఘునాధ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి, వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని ఆయన సూచించారు. కాగా



అంతకుముందు విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సమావేశానంతరం భక్తి ప్రపత్తులతో పాటలు పాడి,ఆటలు ఆడి బతుకమ్మ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.కార్యక్రమంలో సమతా విద్యాసంస్థల డైరెక్టర్లు రామ్ రెడ్డి, నరసింహారెడ్డి డిగ్రీ, జూనియర్,ఒకేషనల్, పారామెడికల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్లు వెంకన్న, చంద్రబాను,నవీన్ రెడ్డి, రవీందర్,ఆధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలి
### జిల్లా వైద్యాధికారి డా. బి.అంబరీష్

**మహబూబాబాద్, అక్టోబర్ 13 (మనం ప్రతినిధి):** చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.అంబరీష్ అన్నారు. శుక్రవారం ఐఎంఏ హాల్ పత్తిపాక రోడ్లో జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. అంబరీష్ ఆధ్వర్యంలో ఫైలేరియా రక్తపోతల స్క్రీనింగ్ గురించి హెల్త్ అసిస్టెంట్ సూపర్వైజర్లకు ఒక్క రోజు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అంబరీష్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా వ్యాధులు సంభవించును కావున ప్రతి మంగళవారము శుక్రవారాలలో ఫ్రైడే డ్రై డే పాటించాలని పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని దోమలు కుట్టకుండా కిటికీలకు మస్కిటో నెట్స్ బిగించుకోవాలని సాయంత్రము 6 గంటల లోపు దర్వాజలు మూసుకోవాలని కోరారు. 16-10-2023 నుండి ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే చేయబడునని ఈ రక్త పూతల వల్ల ఫైలేరియా ఉందో లేదో పరీక్షించి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.దీనిలో భాగంగా డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ శిరీష శిక్షణా కార్యక్రమాన్ని ఆరోగ్య కార్యకర్తలకు మరియు సూపర్వైజర్స్ కు, ఫైలేరియా రక్తపోతలు ఎలా సేకరించాలో శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణ అర్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపీచంద్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె.వి.రాజు, సూపర్వైజర్ ఫాహీముద్దీన్, శరత్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ పరిశీలించిన కలెక్టర్

**మరిపెడ, అక్టోబర్ 13(మనం న్యూస్):** జిల్లా కలెక్టర్ కె.శశాంక మరిపెడ మండల కేంద్రంలోని ఆర్.అండ్.బి.గెస్ట్ హౌస్ ను శుక్రవారం అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిల్డింగును పరిశీలించి



రానున్న ఎన్నికలకు అధికారుల విడిది కోసం ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టి సిద్ధం చేయాలని అన్నారు. గెస్ట్ హౌస్ ముఖద్వారాన్ని సరిచేయాలన్నారు. పచ్చదనాన్ని ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్, ఎలక్ట్రిక్ కు సంబంధించి, వివిధ మరమ్మతులకు పంచాయతీ రాజ్, ఇరిగేషన్,ఆర్.అండ్.బి అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ నరసింహారావు, ఆర్.అండ్.బి.ఈ ఈ తానేశ్వర్, మునిసిపల్ కమిషనర్ రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

**మరిపెడ, అక్టోబర్13 (మనం న్యూస్):**మరిపెడ మున్సిపాలిటీ లోని సీతారాంపురం కాలనీ నందు బొడ్డెమ్మ వేడుక లు మహిళలు చిన్నారులు కలిసి 9 రోజులు పూజింజి ఘనంగా నిర్వహించారు. బొడ్డెమ్మను తొమ్మిది రోజులు పూజించి తొమ్మిది రోజు నిమజ్జనం చేశారు. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు బొడ్డెమ్మ చుట్టూ



నృత్యం చేస్తూ తిరుగుతూ,కోలాటాలతో భజనలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కనక రత్నం, లక్ష్మి, సుమతి, రాజేశ్వరి, స్వప్న,లలిత, కలమ్మ, పిచ్చమ్మ, రాజేశ్వరి,సత్యవతి, ఉషారాణి, కృష్ణవేణి, సావిక, ప్రణవి, రజిత, విజయ, జయమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆటలలో పాల్గొనే విధంగా చొరవ తీసుకోవాలి : కలెక్టర్ శశాంక

**మరిపెడ, అక్టోబర్ 13(మనం న్యూస్):** గురుకులాలలోని అందరు విద్యార్థులను ఆటలలో పాల్గొనే విధంగా ప్రిన్సిపాల్ లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రానున్న రోజులలో ఈ జోన్ నుండి ఎక్కువ పథకాలు సాధించి ఇంటర్ సొసైటీ మీట్ లలో కూడా విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచాలని అన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో 9వ జోనల్ స్పోర్ట్స్ మీట్-2023 ను జిల్లా కలెక్టర్ కె.శశాంక ప్రారంభించారు.ముందుగా కళాశాల ప్రాంగణంలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల కవాతుతో కలెక్టర్ ను ఆహ్వానించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ను కలెక్టర్ శశాంక జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల్లో విద్యార్థుల నైపుణ్యతలో చాలా మార్పు వచ్చిందని అన్నారు . ఈ క్రీడలు దాదాపు 9 ఈవెంట్లలో జరుగుతాయని అక్టోబర్ 13వ తేదీ నుండి 26వ తేదీ వరకు అండర్ 14, 17, 19 లలో సుమారు 84-85 పాఠశాలల నుండి దాదాపు 945 మంది విద్యార్థులు పాల్గొననున్నారని అన్నారు. ఆటల యొక్క ప్రాముఖ్యత 10వ తరగతి ఇంటర్ తర్వాత తెలుస్తుందని ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యం ఫిట్ గా ఉండడానికైనా ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచిస్తూ, టీమ్ స్పిరిట్ ఉండాలన్నారు.జీవితంలో




గెలుపోటములు అనేవి కేవలం ఆటల ద్వారానే తెలుస్తాయని గురుకులాలలోని అందరు విద్యార్థులను ఆటలలో పాల్గొనే విధంగా ప్రిన్సిపాల్ లు ప్రత్యేక చొరవ తీసుకోవాల్లన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన విన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీ ఈ ఓ రమాదేవి, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్,ఈ.డి.ఎస్సీ కార్పొరేషన్ బాలరాజు, ఆర్.సీ.ఓ.ప్రత్యూష, సొసైటీ స్పోర్ట్స్ అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, మండలాల అధికారులు, ప్రిన్సిపాల్ లు,పిడి లు,పి.ఈ.టీ లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమావేశం

**మహబూబాబాద్, అక్టోబర్.13(మనం ప్రతినిధి):** ఎన్నికల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి అసెంబ్లీ ఎన్నికల నియమావళిలో ఎక్స్పెండించర్ మానిటరింగ్ అధికారులు పాటించాల్సిన నియమాలను ఎలక్షన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ రోజు సీజ్ చేసిన డబ్బులను ఆరోజు ఉదయం సమయంలో అయితే కలెక్టరేట్ లోని రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్ తీసుకొని వెళ్లాలని తర్వాత స్ట్రాంగ్ రూమ్ లో పెట్టాలని ఒక డిప్యూటీ తహసీల్దార్ పర్యవేక్షణలో ఉండాలని అన్నారు. జప్తు చేసిన నగదు తగిన ఆధారాలు చూపని దానిని బ్యాంకు లలో భద్రపరచాలని సీజ్ చేసిన డబ్బులను సీల్ వేయాలని, స్టీల్ బాక్సులలో మాత్రమే నగదును పెట్టాలని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీమ్ లలో ఒక అధికారిని నియమించాలని అన్ని టీమ్ లలో వీడియో గ్రాఫర్ ఉండాలని ఎవరు వీడియోగ్రఫీ చేస్తున్నారో వారి వివరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రతీ పనిని ఖచ్చితంగా కెమెరాలలో బంధించాలని అన్నారు. నోడల్ అధికారులుగా ఆర్వో లు వీటి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. వీడియోగ్రఫీ బ్యాకప్ భద్రపరచాలని ప్రతీ రోజు నివేదికలు ఆర్వోకు పంపివ్వాలని, వీడియోను అకౌంటింగ్ టీమ్ కు పంపివ్వాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున ప్రతీ ఒక్క రాజకీయ పార్టీల యొక్క కదలికలను, సమావేశాలను వీడియాగ్రఫీ చేయాలని ఎఫ్.ఎస్.టి లను పంపి వాటి పై నిఘా ఉంచాలని అన్నారు. అటువంటి ఏవైనా జరిగిన



సందర్భంలో అవి పార్టీ వ్యయంగా రికార్డు చేయాలని అన్నారు. ప్రొఫార్మ ప్రకారం స్టాటిక్ సర్వేయలెన్స్ బృదం లీడర్లను సమాచారం ఇవ్వాలని అన్నారు. అకౌంటింగ్ టీమ్ అధికారులను రేట్ కార్డు తయారు చేయాలని అన్నారు.సీ.విజిల్ లో ఏదైనా కంప్లైంట్స్ వస్తే ఎఫ్.ఎస్.టి బృందాలు ఖచ్చితంగా షెడ్యూల్ నిర్ణయించుకొని చాలా త్వరగా పని పూర్తి చేయాలన్నారు. సీ.విజిల్ ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో వాటి యొక్క స్థితిని అడిగి తెలుసుకుని అధికారులకు రోజు వారీగా వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాటికి తగు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారులు ఎన్నికలలో నిర్వర్తించాల్సిన విధులలో అలసత్వం వహించరాదని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి సత్యనారాయణ, ఎన్నికల ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ అధికారులు, స్టాటిక్ సర్వేయలెన్స్ టీమ్ అధికారులు, విజిలెన్స్ టీమ్ అధికారులు, అకౌంటింగ్ టీమ్ అధికారులు, సోషల్ మీడియా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ కె.శశాంక

**దంతాలపల్లి,అక్టోబర్ 13 (మనంన్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండలం వేములపల్లి స్టేజి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ శశాంక శుక్రవారం తొర్రూర్ డిఎస్పీ వెంకటేశ్వరబాబు తో కలిసి తనిఖీ చేశారు. వాహనాల రాకపోకలకు గమనించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసి వీడియో గ్రఫీ చేయించాలని, వాహనాల తనిఖీ కి సంబంధించిన రిజిష్టర్ ను పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలనీ, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టలని సూచించారు. స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు రోజు వారీ నివేదికలను పై అధికారులకు పంపివ్వాలని, విధులలో అలసత్వం వహిస్తే ఖఠినంగా



వ్యవహరించాల్సివస్తుందని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్డీఓ నరసింహారావు, స్టాటిక్ సర్వేలయన్స్ బృందం పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కూలి బంధు ప్రకటించాలి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లుసుధాకర్ రెడ్డి

**కురవి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** భూమి లేని వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో కూలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మండల మహాసభకు తురక రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న చింతకుంట్ల వెంకన్న ,నల్లు సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పని లేని రోజులలో పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కోత విధిస్తూ రకరకాల కొర్రీలు పెడుతూ నిర్వీర్యపరిచే కుట్ర పన్నుతుందని విమర్శించారు. భూమిలేని నిరుపేదలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వీరిని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని సంక్షేమ పథకాలలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని క్రమంగా వీరికి భూమిని పంచాలని కోరారు .వ్యవసాయ కూలీలకు 5000 రూపాయల పెన్షన్, రోజుకి 600 కూలి ఇవ్వాలని, కోనేరు రంగారావు సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్



చేశారు. నూతన కమిటీ ఎన్నిక సంఘ గౌరవాధ్యక్షులుగా కన్నే వెంకన్న, అధ్యక్షులుగా బసవ కొమరయ్య ,ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు కోశాధికారిగా అప్పాల వెంకన్నల తో పాటు ఏడుగురుతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ మహాసభలో పార్టీ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, దూది కట్ల సారయ్య, నిలిగొండ నాగేశ్వరరావు, బూర్గుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లికి తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు మద్దతు

**తొర్రూరు, అక్టోబర్ 13 (మనం న్యూస్)**:మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో



సూనార్ స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.బి అర్ ఎస్ లోకి కాంగ్రెస్ కు చెందిన గుర్తూరు గ్రామ ఉప సర్పంచ్పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ ఉప సర్పంచ్, కాంగ్రెస్ కు చెందిన ఆవుల సుజాత రవికుమార్, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఈదునూరి మధు లు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బి అర్ ఎస్ పార్టీ లో కి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు.

# ముగిసిన తొమ్మిదవ రోజు బొడ్డెమ్మ

## –దంతాలపల్లిలో ఆటపాటలతో మహిళల ఆనందోత్సవాలు..

**దంతాలపల్లి, అక్టోబర్ 13(మనం న్యూస్):** స్థానిక మండల కేంద్రంలో కనకదుర్గ కమిటీ మరియు శ్రీ వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారము ఆడపడుచులు అందంగా తయారు చేసిన బొడ్డెమ్మ (గౌరమ్మ). ఈ అమ్మవారి పండుగను మన తెలంగాణ



ఆడపడుచులు కుంకుమ, పసుపు, పాలు,పువ్వులు తీసుకొని పుట్టకాడికి వెళ్లి పూజలు చేసి అందరూ కొంత కొంత పుట్టమట్టి,ఎర్ర మట్టి తీసుకువచ్చి దానిని అందరూ మంచిగా కలిపి ఒక పీటపై బొడ్డెమ్మ ను అందంగా మలచి పసుపు,కుంకుమ, పువ్వులతో అందంగా అలంకరించి ఆ పీటపై నిలుచున్న బొడ్డెమ్మను వాకిట్లో మంచిగా ఊకి, నీటితో తడిపి మంచింగా ఏర్రమట్టితో అలికి ముగ్గులు వేసిన తరువాత పీటపై నిలుచున్న బొడ్డెమ్మను ఆ ముగ్గుమీద పెట్టి కొబ్బరికాయ కొట్టి ఆటలాడుకోడం ఆనవాయితీ గా వస్తున్నా విషయం, అదేతీరులో చిన్న పిల్లలు,ఆడపడుచులు, పెద్దవారు అందరూ బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలాడుచూ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ ఆనందంలో తేలిపోతూ అలా అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు పూజలు చేస్తూ అమ్మవారికి భక్తితో పూజలు నిర్వహించి చివరిరోజున బొడ్డెమ్మను ఊరు చివర రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలోని చెరువులో నిమర్జనం చేశారు.

# క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

## –ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి

**తొర్రూరు, అక్టోబర్ 13 (మనం న్యూస్):**క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని ఎస్ జీ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు.ఎస్ జీ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 67 రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల, బాలికల రగ్బీ పోటీలు బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాల,యతి రాజారావు పార్కులో ప్రారంభమయ్యాయి.ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ....రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని తెలిపారు. రగ్బీ క్రీడలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా ప్రతి పల్లెల్లోనూ కోట్లాది రూపాయలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేలా ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదన్నారు.ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. క్రీడాకారులు కూడా మరింతగా రాణించాలని కోరారు. క్రీడాకారులు ఆయా క్రీడల్లో



రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తేవాలన్నదే కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికీ దోహదం చేస్తాయని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో 600 మంది క్రీడాకారులు 30 మంది టెక్నికల్ ఆఫీసల్,100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,క్రీడా కన్వీనర్ చెడుపెల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూనఫ్ ఖాన్, బిస్మన్న,రమేష్,శ్రీనివాస్, పేట టీఎస్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్,సునీల్,రేమో శ్రీనివాస్, మైలా మాధవి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 13 (మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రధానోపాధ్యాయురాలు దరావత్ శారథ అన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలోని శ్రీరామ విద్యాలయంలో



శుక్రవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాళ్లు అంతా ఒక్కచోట చేరి వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. విద్యార్థులు సైతం సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను ఉపాధ్యాయ బృందం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మపురి నాగరాజు,రమ,కల్పన,సమ్మక్క,శ్రీను,నందిని, పాఠశాల డైరెక్టర్ మర్రి లక్ష్మి,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఇసుక గండం.....

## ఇసుక లేకపోవడంతో అభివృద్ధి నిర్మాణాలలో అంతరాయం...

**మధిర,అక్టోబర్ 13( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మధిర తో పాటుగా మధిర మండల పరిధిలో పలు గ్రామాల్లో అభివృద్ధి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ లోపల ఎలక్షన్ కోడ్ వచ్చినా కూడా కాంట్రాక్టర్లు అభివృద్ధి నిర్మాణ పనులను ఆపకుండా ఏదో విధంగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్న తరుణంలో కొంతమంది అభివృద్ధి పనులు అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాహాసిల్దార్ కార్యాలయం నుండి ఇసుక ఓపెన్ తీసుకొని నిర్మాణ పనుల కోసం ఆయా ప్రాంతాల్లో ఇసుకను డంప్ చేయగా వాటిని కూడా ఫోటోలు తీసి సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తూ అసత్య ప్రచారాలకు కొనసాగిస్తున్నారని ఇంకా ఏ విధంగా పనులు ముందుకు సాగించాలని కాంట్రాక్టర్లు తెలియజేస్తున్నారు.ఈ అభివృద్ధి పనులకు కావాల్సిన మెటీరియల్ అంతా ఉన్నా కూడా ఇసుక కొరత ఏర్పడడంతో నిర్మాణ పనులు ఎక్కడికక్కడే మధ్యలో ఆగిపోయాయని సంబంధిత వర్కుల కాంట్రాక్టర్లు, గ్రామ సర్పంచులు తెలియజేస్తున్నారు. మధిర ప్రాంతంలో నిర్మాణం పనులు చేపట్టాలంటే ఏ కాంట్రాక్టర్ కూడా ముందుకు రాని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకవేళ ఎవరైనా కాంట్రాక్టర్ పని చేయడానికి పూనుకుంటే వాళ్లకి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. కొంతమంది వ్యక్తులు కాంట్రాక్టర్ నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అనేక ఆరోపణలు మధిర



ప్రాంతంలో ఎల్లువెత్తుతున్నాయి. డబ్బులు ఇవ్వని పక్షంలో నిర్మాణాలకు ఆటంకాలు కలిగిస్తున్నట్లు పలువురు కాంట్రాక్టర్లు మీడియా ముఖంగా వాపోతున్నారు. ఇప్పటికే ఎలక్షన్ కోడ్ వల్ల బిల్లులు వస్తాయా.... రావా? అని కాంట్రాక్టర్లు సంసిద్ధంలో ఉండి కూడా మొదలుపెట్టిన పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్న తరుణంలో కొందరి ద్వారా అభివృద్ధి పనులకు అనేక ఆటంకాలు కలిగిస్తున్నారని ఇటువంటి పరిస్థితుల్లో వర్క్ను మధ్యాంతరంగా వదిలిపెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు కాంట్రాక్టర్లు తెలియజేస్తున్నారు. ఎలక్షన్ సమీపిస్తున్న తరుణంలో మొదలుపెట్టిన అభివృద్ధి నిర్మాణానికి సంబంధించిన పనులను తొందరగా పూర్తి చేయాలంటే అవసరమైన ఇసుకను అందించే విధంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని గుత్తేదారులు, సర్పంచులు కోరుతున్నారు.

# చిన్నారులకు టీకాలు

**మధిర, అక్టోబర్ 13(మనం న్యూస్):** ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 లో భాగంగా శుక్ర వారం చిన్నారులకు మాటూరు పి హెచ్ సి సిబ్బంది టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో కంటికి సంబంధించిన సమస్యలు రాకుండా విటమిన్ ఏ సిరప్ ఐదు సంవత్సరముల వరకు ప్రతి ఆరు నెలలకి ఒకసారి మొత్తం తొమ్మిది



సార్లు ఈ సిరప్ తాపించాలన్నారు. మీ దగ్గరలోని ఆశా కార్యకర్తలు కానీ ఏఎన్ఎం ని కానీ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాటూరుపేట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత బంధు ఎన్నికల స్టంట్

## ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యలు అర్థరహితం : వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**భద్రాచలం, అక్టోబర్ 13( మనం న్యూస్ ):** బడ్జెట్లో ప్రకటించిన 17,700 కోట్లు దళిత బంధు నిధులు విడుదల చేయకుండా, దొంగ లిస్టులతో దళిత బంధు లబ్ధిదారులను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఓటు హక్కుతో ప్రజలు బుద్ధి చెప్పాలని పిసిసి సభ్యులు బుడగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పథకాలను పూర్తిగా అమలు చేయలేని బిఆర్ఎస్ నాయకులు ఓటు అడిగే నైతిక హక్కు లేదు అన్నారు.ఎలక్షన్ కోడ్ వస్తుందని ముందే చెప్పిన మేధావి కేటీఆర్,ఎలక్షన్ కోడ్ కన్నా ముందే పథకాలను ఎందుకు అమలు చేయలేదు అని ప్రశ్నించారు. దళితులను మోసం చేసి ఓట్లు దండుకోవటం కోసం దొంగలిస్టులు ఇచ్చి బిఆర్ఎస్ నాయకులను జనాల్లోకి పంపారు. దళిత బంధు,మైనార్టీ బందు, గృహలక్ష్మి, బీసీ బందు పథకాలను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయలేని అసమర్థులు బిఆర్ఎస్ నాయకులని విమర్శించారు. పార్టీ కండువా కప్పుకొని, జండా పట్టుకున్న వారికే పథకాలు అని ఎమ్మెల్సీ తాతా మధు అన్న మాటలు నిన్న వైరల్ అయ్యాయి, ఆ వీడియో ఇప్పటిది కాదు అని ఆయన ఇచ్చిన వివరణ విడ్డూరంగా ఉంది. వీడియో ఎప్పటికీ అయితే మాత్రం అధికారులు నీ తొత్తులు అని మాట్లాడే అర్హత నీకు ఎవరిచ్చారు, నీ పార్టీ కండువా కప్పుకునే వాళ్ళకి ప్రభుత్వ పథకాలని మాట్లాడి నీచ రాజకీయాలు చేసే మిమ్మల్ని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారిని హెచ్చరించారు. ఈ విషయంపై పార్టీ పెద్దలతో మాట్లాడి చర్చించి,ఎలక్షన్ ఫిర్యాదు చేస్తామని అన్నారు. మొన్న కేటీఆర్ భద్రాచల పర్యటన షెడ్యూల్లో కనీసం రామయ్య దర్శనానికి టైం కేటాయించకపోవడం దౌర్భాగ్యమైన విషయం.పదేళ్లు మంత్రిగా ఉన్న కేటీఆర్ భద్రాచలానికి ఒక్కసారైనా వచ్చాడా,ఎన్నికలు వచ్చేసరికి భద్రాచలం ప్రజలు ఓట్లు దండుకునేందుకు అవ్వని పనులకు శంకుస్థాపలు చెయ్యాలని చూస్తే రాములవారు



ఆగ్రహిస్తే శంకుస్థాపన ఆగిన పరిస్థితి అని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ఒక టీం ఇక్కడికి వచ్చి తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి జిల్లాగా భద్రాచలం అనే ప్రకటిస్తామని చెప్పి పదేళ్లపాటు హరీష్ రావు కనపడకుండా పోయాడన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి భద్రాచలం ప్రాంతానికి ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తూనే ఉంది అన్నారు.ఆ అన్యాయాన్ని ఎదిరిస్తూనే శాసనసభ్యులు పొదెం వీరయ్య అనేకమార్లు శాసనసభ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. అయినా ఒక్క పైసా కూడా ఇవ్వని ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఈరోజు కొత్తగా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పటం సిగ్గుచేటని అన్నారు. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను కలిపి భద్రాచలాన్ని అభివృద్ధి చేయమని అడిగితే, భద్రాచలాన్నీ మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో తీసుకొచ్చిన మీరు భద్రాచల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పటం దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందన్నారు.. ఈ ఎన్నికల్లో ఎంఎల్ఏ మరో సారి గెలవనున్నారని తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బంధం శ్రీనివాస్ గౌడ్,ఎన్ ఎస్ యు నియోజకవర్గం అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రసమల రాము,ధారా తరుణ్ మిత్ర,సేలం రామ్మోహన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి,పందాల సరిత,తుమ్మల రాణి, కుమారి,వసీమ,హసీనా, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తాం...

## భద్రాచలం నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి, ఎమ్మెల్సీ తాతా మధు

**వెంకటాపురం, అక్టోబర్ 13(మనం న్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావునూ ఆశీర్వదించాలని భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి, ఎమ్మెల్సీ తాతా మధు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లయితే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో భద్రాచలం లో ఎటువంటి అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. రాష్ట్రంలో దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు అభివృద్ధి ఈ ప్రాంతంలో జరగలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భద్రాచలం ప్రాంతంలో ఎంతో కొంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దేశంలో ఎటువంటి అభివృద్ధి జరగని విషయం అందరికీ తెలిసిందే అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థికి శ్రీరామరక్ష అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులతో ఒరిగేదేమీ లేదన్నారు. ఆయా పార్టీలకు ఓటు వేయడం నిరుపయోగమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు. గతంలో భద్రాచలం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున కుంజా సత్యవతి గెలిచి రాష్ట్రంలోనూ అదే పార్టీ అధికారంలో ఉండగా ఏమి అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వాదాన్ని భుజాన ఎత్తుకొని ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ హయాంలోని అభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి ఓటు వేయడం ద్వారానేనియోజకవర్గంలో అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని తెలిపారు.వెంకటాపురం మండల కేంద్రంలో



ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రిని అడగగానే ఆ ఫైల్ పై ఆయన వెంటనే సంతకంచేశారని, ఈలోగా ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా ఆ ఫైల్ఆగిందన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు తధ్యమన్నారు. అనంతరం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో వైద్య రంగంలో పనిచేసిన అనుభవం తనకు ఎంతో ఉందని, గిరిజన సమస్యల పట్ల అవగాహన తనకు ఎక్కువగా ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలకు వచ్చానని, తనను ఈ దఫా ఆదరించాలని ఆయన కోరారు. అంతకుముందు మండల కేంద్రానికి సమావేశానికి వచ్చిన ఎమ్మెల్సీ తాతా మధు, తెల్లం వెంకట్రావు లకు స్థానిక టిఆర్ఎస్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 300 మంది కార్యకర్తలు ఈ సందర్భంగా తాత మధు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తాతా మధు పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, చిడం రవికుమార్, అన్నం సాంబశివరావు,బొల్లి చలమయ్య, తిరుపతిరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు జారే ఆదినారాయణ సంతాపం



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 13( మనం న్యూస్):** మండలంలోని వెంకటాపురం గ్రామంలో సున్నం రాములు, పెంట్లం గ్రామంలో సోయం బోడమ్మ, వీరు అనారోగ్యంతో బాధపడుతు స్వర్గస్తులయ్యారు. వారి భౌతికయాన్ని కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో,పర్సా వెంకట్, సర్పంచ్ బోడ పద్మ, వేముల రమణ, పరకాల లక్ష్మారెడ్డి, దుబ్బాకుల రాము, మడివి నాగేంద్రబాబు, మరీదు వేణు, లాలు, గుంట్రు సాయి, మడకం రాజేష్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్ట్ బ్యాగులు పంపిణీ



**బూర్గంపహాడ్, అక్టోబర్ 13 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలోగ్రామాల్ని క్లైమేట్ స్మార్ట్ విలేజ్ లాగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో రైతులకు వర్మీ కంపోస్ట్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. వృక్ష సంయుత వ్యవసాయం చేసే సోషల్ ఫారెసట్య్ రైతులకు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలనే లక్ష్యంతో రైతులకు ఉచితంగా వర్మీ కంపోస్ట్ బ్యాగ్ లను పంపిణీ చేసి సేంద్రియ వ్యవసాయంను పెంపొందించాలనే లక్ష్యంతో ఐటీసీ బంగారు భవిష్యత్తు సహకారంతో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ చేపట్టింది. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్, కోఆర్డినెటర్ రంగారావు, సుంకర కమ్యూనిటి ఆర్గనైజర్ ముత్యాలరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 13 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ కి చెందిన సుమారు 45 కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి ఎంఎల్ఏ రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కైపు నాగిరెడ్డి, గంటా రమేష్, గోనె రాజేష్ ఆధ్వర్యంలోయలగందల రమేష్, యారం శ్రీనివాసరెడ్డి, పేరం సుబ్బారెడ్డి, గంటా కృష్ణ, దూబల అశోక్, హేమంత్ ఇట్టే, గంటా కాంతయ్య, నెల్లెల సాయి, గంటా నవీన్, గంటా శ్రీకాంత్, గంటా నవీన్, గంట నాగేశ్వరరావు, గంటా మహేష్, గంటా కిట్టు, సారంగపాణి కాపరబోయిన, బొబ్బిని సాయి, బత్తిన నాగార్జున, గురు తేజ, గంట రమేష్ , నామ రాకేష్, గంట శోభనాచలం, ఇట్టే నాగరాజు, రంజిత్, పాండవుల ఈదయ్య, లతో సహా పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల కు బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందాయని, అవే బిఆర్ఎస్ ను మూడోసారి గెలిపిస్తాయని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నట్లు తెలిపారు, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ శ్రేణులు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేసేందుకు కంకణ బద్దులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కైపు కగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బత్తుల రామ కొండారెడ్డి, పేరం రాంరెడ్డి, ఎక్కంటి శ్రీనివాస్ రెడ్డి, మూల బాలి రెడ్డి, గడ్డం సతీష్, మేడం రామిరెడ్డి, గాదె నర్సిరెడ్డి,మండల బీసీసీ అధ్యక్షులు చేతుల పెద్ద వీర్రాజు, కామసాని వెంకటేశ్వర్లు, దుగ్గి రెడ్డి బాల నారాయణరెడ్డి, ఇండ్ల రాజేష్, మేడం విజయలక్ష్మి, బండారు సోమయ్య, గడ్డం అనిల్, ఎస్.కె. మదార్ కామిరెడ్డి రామకొండ రెడ్డి,మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్,తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు మృతి



**ఆళ్లపల్లి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన కొమరం నరసింహారావు శుక్రవారం అనరోగ్యంతో మృతి చెందారు. గతంలో 30 సంవత్సరాల క్రితం మార్కోడు గ్రామంలో సర్పంచ్ గా ఎనలేని సేవలు అందించిన విషయాలను స్మరించుకుంటూ ఆయన భౌతికకాయానికి పలువురు గ్రామస్తులు నివాళులర్పించారు.

# వర్గీకరణ కాదు రాజ్యాధికారమే ముద్దు

**భద్రాచలం, అక్టోబర్ 13 (మనం న్యూస్ ):** ఎస్‌సి వర్గీకరణ వద్దని, రాజ్యాధికారమే ముద్దు అని జాతీయ మాల మాహనాడు అధ్యక్షులు ఎర్ర మాల రాములు పేర్కొన్నారు. భద్రాచలంలో జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన మాల




మహానాడు జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని పలు రకాల పార్టీలు వాగ్దానం చేయడం అనేది పనికిమాలిన పని అని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చేవరకు దళిత బహుజన ఓట్ల కోసం వారి మధ్య అగాధాలు సృష్టించి అందలమెక్కటానికి వారు ఆడుతున్న నాటకం అని మన జాతులు తెలుసుకోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా మాలలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జిల్లా రాష్ట్ర నాయకులు యాదగిరి నల్గొండ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రామకోటి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింత్రీయల రవి. నగర అధ్యక్షులు నరేష్. యువజన విభాగం నాయకులు అల్లాడి ధీరజ్. బుయ్యన వీరబాబు. శివ. మంజు. మాల మహానాడు మహిళా నాయకురాలు విద్యార్థి విభాగం. ఉద్యోగ విభాగం. తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి మైనారిటీ అధ్యక్షులుగా షేక్ మహ్మద్ రఫిక్ నియామకం

## మణుగూరు మండల అధ్యక్షులుగా షేక్ నవాబ్

**మణుగూరు, అక్టోబర్ 14 (మనం న్యూస్) :** బహుజన సమాజ్ పార్టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డా,, ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పినపాక అసెంబ్లి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ వింగ్ కమిటీని, మణుగూరు మండల కమిటీని నియమిస్తున్నట్లు భద్రాద్రి జిల్లా ఇంఛార్జి నల్లగట్ల రఘు, అసెంబ్లి అసెంబ్లి ఇంఛార్జి అలెం కోటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మణుగూరు మండల కేంద్రంలోని డా బి ఆర్ అంబేద్కర్ సెంటర్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో అక్టోబర్ 11 న ఎన్నికల



శంఖారావం మహాసభలో ఆర్ యస్ ప్రవీణ్ కుమార్‌తో కండువాలు కప్పుకొని పార్టీలో చేరినతువంటి సోదరులకు పదవులు కేటాయిస్తూ ముస్లిం మైనారిటీ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ మహ్మద్ రఫిక్ ను నియమించినట్లు, అదేవిధంగా ముస్లిం మైనారిటీ వింగ్ మణుగూరు మండల అధ్యక్షులుగా షేక్ నవాబ్ ను, మండల జనరల్ సెక్రటరీ గా షేక్ రషీద్‌ను నియమిస్తున్నట్లు జిల్లా ఇంఛార్జి ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎస్పీ బలోపేతానికి ముస్లిం మైనారిటీ సోదరి సోదరులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లి ఇంచార్జులు అలెం కోటి,బూర్గుల కరుణాకర్ లు, బి వి యఫ్ అసెంబ్లి కన్వీనర్ ఇసంపల్లి శివ కుమార్,మణుగూరు మండల అధ్యక్షులు పీక మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహనా సదస్సు

**దమ్మపేట, అక్టోబర్ 13(మనం న్యూస్):** దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా మందిర ప్రాంగణంలో మత్తె వెంకటేశ్వరరావు అధ్వర్యంలో దేవకుమారి అధ్యక్షతన పోస్ట్ ఆఫీస్ లోని వివిధ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాల్వంచ ఐ పీ ఓ. కె ప్రవీణ్ కుమార్, పాల్వంచ సబ్ డివిజన్ యం ఓ శేషు మాట్లాడుతూ




పోస్ట్ ఆఫీస్ లోని పథకాల గురించి గ్రామ ప్రజలకు. అన్ని బ్రాంచి పోస్ట్ మాన్ లకు పోస్టు మాస్టర్లకు ఖాతాదారులకు అవగాహన కల్పించారు. పథకాలు గురించి గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పిఓ

## పెద్దవాగు బ్రిడ్జి త్వరగా మరమ్మత్తులు చేపట్టండి...

**కరకగూడెం, అక్టోబర్ 13 (మనం న్యూస్):** ఓటర్లకు అసౌకర్యం కలిగించకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రతిజ్ఞ అన్నారు. మండలంలో శుక్రవారం భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పిఓ, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఏడూళ్ళ బయ్యారం సిఐ శివ ప్రసాద్ ఎస్ఐ రాజారాం తాసిల్దార్ రవి కుమార్ అధికారులతో శుక్రవారం కరకగూడెం మండలంలోని ఆరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చిరుమళ్ళ పోలింగ్ కేంద్రానికి వెళ్ళె క్రమంలో బ్రిడ్జి తెగి ఉండటంతో ఎన్నికల సమయం వరకు ప్రత్యామ్నాయ రహదారి ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, ఏడూళ్ళ బయ్యారం సీఐ శివ ప్రసాద్, ఎస్ఐ రాజారాం, తహసిల్దార్ రవి కుమార్, ఆర్ఐలు హుస్సేన్ రాజు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమీపించడంతో జంపింగ్ జిలానీలు

## –అటు వారు ఇటు... ఇటున్న వారు అటు

## –ఎన్నికల పోలింగ్ దగ్గర పడే కొద్ది మరింతగా జంపింగ్’’లకు ఛాన్స్

**చర్ల, అక్టోబర్ 13 (మనం న్యూస్ ):** రానున్న ఎన్నికలకు పార్టీలో గోడ దూకుళ్ళు పెరిగాయి. నోటిఫికేషన్ వెలువడక ముందునుంచే మొదలైన పార్టీ జంపింగ్ లు. పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది మరింతగా ఊపందుకున్నాయి. ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు అన్నట్టుగా పార్టీలు మారిపోతున్నారు. సాధారణ కార్యకర్త మొదలు కీలక నేతల దాకా కండువాలు మార్చేస్తున్నారు. ఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలన్నీ వీలైనంత మేర 'ఆకర్ష 'మంత్రం పఠిస్తున్నాయి. ఉన్నవాళ్లను కాపాడుకోవడం, ఇతర పార్టీల వారికి గాలం వేయడం, వదిలి వెళ్లినవారిని సొంత గూటికి తెచ్చుకోవడం లక్ష్యంగా వ్యూహాలను అమలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏకగ్రీవంగా బిఆర్ఎస్ గెలిచిన ఏదైనా పంచాయతీ ఉంది అంటే అది చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామపంచాయతీ గా చెప్పుకోవచ్చు. అప్పటి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పూసుగుప్ప గ్రామస్తులు అందరూ ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారు. రాను రాను మారిన రాజకీయాలకు అనుగుణంగా గ్రామంలో ఉన్న ఓటర్లు మారారు అనటంలో అతిశయోక్తి లేదు. సెప్టెంబర్ 27 వ తారీఖున గ్రామస్తులందరూ సిపిఎం పార్టీలో చేరినట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. రెండు వారాల తర్వాత అదే పూసుగుప్ప గ్రామస్తులందరికీ స్వయంగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య గ్రామ పర్యటనలో భాగంగా అక్టోబర్ 9వ తేదీన ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్టు గ్రామస్తుల ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ వారు ప్రతిక ప్రకటన విడుదల చేశారు. చేరికల కార్యక్రమం అయిన మరుసటిరోజు



అదే గ్రామస్తులు మరో పత్రిక ప్రకటన చేశారు. తమ గ్రామస్తులందరం సిపిఎం పార్టీలోనే ఉన్నామని.గ్రామ సమస్యలు తెలుసుకోవడానికి వచ్చాను అంటూ మీటింగ్ పెట్టి బలవంతంగా కాంగ్రెస్ జెండాలు మెడలో వేసి పార్టీలో చేరారంటూ ప్రచారం చేయడం ఎంతవరకు కరెక్ట్ అంటూ గ్రామస్తులు సంతకాలు చేసిన పత్రిక ప్రకటన ఇచ్చారు. ఇంకేముంది ఒకరిపై ఒకరు పత్రికా ప్రకటనలు గట్టిగానే ఇచ్చుకున్నారు. ఇంతకీ పూసు గుప్ప గ్రామస్తులు ఏ పార్టీలో ఉన్నారో తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఇతర పార్టీలు ఉన్నాయి. అక్టోబర్ 7వ తారీఖున చర్ల మండలంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి బిఅర్ఎస్ పార్టీలో చేరారు. రాజకీయ అనూహ్య పరిణామాల నడుమ తిరిగి సొంత గూడు అయిన కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చర్లలో ముఖ్య నాయకుల సమక్షంలో చేరారు. చర్ల మండలంలో మలుపులు తిరుగుతున్న రాజకీయాలను అంచనా వేయటం ఎవరి తరం కావడం లేదు. ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెల్లవారితే ఏ పార్టీలో చేరుతారో తెలియని గందరగోళ పరిస్థితుల నడుమ వివిధ పార్టీ నాయకులు తలలు పట్టుకున్నారు. పోలింగ్ తేదీ దగ్గరపడే సమయాన్ని ఇంకెన్ని జంపింగ్ జపాంగ్‌లు ఉంటారో వేచి చూడాల్సిందే.

# మార్కోడు దళిత కాలనీలో కాంగ్రెస్‌కు జై

## దళిత బందు ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ విమర్శ

**ఆళ్లపల్లి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** కారుకు బై బై చెబుతూ మండల పరిధిలోని మార్కోడు గ్రామానికి చెందిన దళిత కాలనీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ కు జై జై అంటూ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం దళిత కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశం లో పలు దళిత కుటుంబీకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తమకు అందడం లేదని, పార్టీలో సరైన గుర్తింపు లేదని, దళిత బంధువులో అవకతవకులు జరిగినట్లుగా ఆరోపించారు. దళిత బంధు పథకం ప్రభుత్వం లేనివారికి చెందాలని ఉద్దేశంతో అమలు చేసినప్పటికీ సరియైన పరిశీలన జరగకుండానే అమలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను, మూడు ఎకరాల భూమి ఇవ్వకపోగా తమ భూమిని హరితహారం పేరుతో లాక్కొని నిరాశ్రయులను చేశారని అన్నారు. తాము నిరుపేద కుటుంబాలకు చెందిన వారిమి అని ఎమ్మెల్యే వెంట పది సంవత్సరాలుగా అన్ని కార్యక్రమాలకు స్థానిక నాయకత్వం చెబితే



పాల్గొన్నామని అలాంటి మమ్ములను గుర్తించకపోవడం అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో సుమారుగా 50 కుటుంబాలు చేరనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కీసరి బాబు, పురుషోత్త వెంకన్న, దొడ్డి శ్రీను, బంధు మల్లేష్, దొడ్డి రామ్మూర్తి, బంద్ శేఖర్, బొబ్బలు లాలు, బొమరా రాంబాబు, చేపల సునీల్, సత్తెనపల్లి నరసింహారావు, సత్తెనపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# జెమినీ వైరస్ సోకి తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులు

## –నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం డిమాండ్

**చర్ల, అక్టోబర్ 13( మనం న్యూస్ ):** జెమినీ వైరస్ వ్యాపించి తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కేశవాపురం ఏరియాలో జెమినీ వైరస్ కారణంగా వందల ఎకరాలను నష్టపోయిన రైతులను ఆయన కలిసి మాట్లాడారు. మిర్చి తోటలను సందర్శించిన ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు తయారుచేసిన విత్తనాలు, పురుగుమందులు ఎరువులు ఉపయోగించినప్పటికిని రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతుల నష్టానికి తెలంగాణ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీమా సంస్థలకు పెద్ద మొత్తంలో చెల్లించే చెల్లింపులు ఇటువంటి విపత్తు సమయం లో ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.



నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రైతు సంఘం నాయకులు ఎలమంచిలి రవికుమార్, జిల్లా నాయకులు కే. బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కారం నరేష్, కృష్ణ, మండల కమిటీ సభ్యులు పి. సమ్మక్క ,దొడ్డి హరినాగవర్మ, పెద్ద ఎత్తున కేశవాపురం రైతులు ,సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రెజొనెన్స్‌లో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని వి.డి.వోస్‌కాలనీలోని రెజొనెన్స్ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులు తంగేడు, బంతి, చేమంతి, మరియు రకరకాల పువ్వులతో బతుకమ్మలను తయారు చేశారు. విధ్యార్థులందరు సాంప్రదాయ వస్త్రాలను ధరించి గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ఆడుతూ, పాడుతూ, చప్పట్లు కొడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయినులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీనకాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. మహిళలకే పరిమితమైన ఈ పండుగ ఒకరి మధ్య ఒకరికి స్నేహభావాన్ని పెంపొందించుకోవటానికి దోహదపడుతుందనీ, ఈ తరం విద్యార్థులకు మన సంస్కృతీ, సాంప్రదాయాలపట్ల గౌరవం, అవగాహన కలిగించుటకు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ టి.గోపాలక్రిష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండుగ బతుకమ్మ

### తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య

**ఖమ్మం, అక్టోబర్ 13(మనం న్యూస్):** స్థానిక మమత హస్పిటల్ రోడ్‌లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, బతుకమ్మ పండుగకు తెలంగాణ సిద్దమైందని, మహాలయ అమావాస్య నాడు ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు అశ్వయుజ అష్టమితో ముగుస్తాయని వివరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణా ప్రజలకు అత్యంత ప్రధానమైనదనిగా, తెలంగాణలో ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారని తెలియజేశారు. అనంతరం వివిధ రకాల పూలను త్రికోణంలో అమర్చి చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. చేతన్ మాధుర్, ఆర్.ఐ. జయప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ రాజ్‌కుమార్ జోషి, ఏడుకోండలు, కోఆర్డినేటర్ కృష్ణరావు, వైస్‌ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్, కె.వి.ఆర్, నవీన్, రామారావు, లక్ష్మీనరసింహ, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## న్యూఇరా పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం, అక్టోబర్ 13(మనం న్యూస్):** ఖమ్మంలోని న్యూఇరా పాఠశాలలో విద్యార్థినులు చేతిలో బతుకమ్మలు ఎంతో శోభాయమానంగా అందరినీ ఆకట్టుకుంది. ప్రాధమిక స్థాయి విద్యార్థినుల దగ్గర నుండి ఉన్నత స్థాయి విద్యార్థినులు, ఉపాధ్యాయునులు అందరూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రధారణతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరక్టర్ డా॥పి. భూమేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగన్నారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుకని, బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక దారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ అని పండగ విశిష్టతను విద్యార్థినులకు వివరించారు. బతుకమ్మ పండుగకు ఉపయోగించే పూలు కూడా ఔషద గుణాలు ఉన్న పువ్వులన్నారు. ఈ విషయ పరిజ్ఞానం ఈతరం వారికి తెలియజేయాలనే దృక్పధంతో మందస్తుగా ఈ వేడుకలు మన పాఠశాలలో జరపడం ఆనందగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.





# బతుకమ్మ పండుగ విశిష్టత

**మహబూబాబాద్ అక్టోబర్ 13(మనం ప్రతినిధి):** ఆశ్వయుజ మాసం వచ్చేస్తుందంటే.. బతుకమ్మ పండుగ కూడా వచ్చేసినట్లే. భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిదిరోజుల పాటు జరిగే ఈ పండగ తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా జరుపుకుంటారు. అయితే ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఈ పండుగకి ఎంతో ప్రాముఖ్యత వుంది దసరాకు రెండు రోజుల ముందు వచ్చే ఈ పండుగను బతకమ్మ పండుగ, గౌరి పండుగ, సద్దుల పండుగ అనే పేర్లతో వ్యవహరిస్తారు.

**'బతుకమ్మ' వెనుక కథ...**

బతుకమ్మ పండుగ వెనుక అనేక కథలు ప్రాచుర్యంలో వున్నాయి. వాటిలో ముఖ్యంగా పేర్కొనే కథ ఇది. ఒక బాలిక భూస్వాముల అకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంది. అప్పుడు ఆ ఊరి ప్రజలు అందరూ ఆమెను కలకాలం ''బతుకమ్మా'' అని దీవించారట. అప్పటి నుంచి ఆ బాలికను కీర్తిస్తూ, గౌరమ్మని పూజిస్తూ స్త్రీలకు సంబంధించిన పండుగగా 'బతుకమ్మ' ప్రాచుర్యం పొందింది. 'బతుకమ్మ' వేడుక సందర్భంగా స్త్రీలందరూ తమకు ఎలాంటి ఆపదలు రాకూడని, తమ భర్తకు, పిల్లలకు ఎలాంటి ఆపద రాకూడదని గౌరమ్మని వేడుకుంటారు. అలాగే బతుకమ్మ పండుగకి సంబంధించి మరో వృత్తాంతం కూడా ప్రచారంలో వుంది. ఇంకొక వృత్తాంతములో దక్షిణ భారత దేశాన్ని పాలించిన చోళ వంశ చక్రవర్తి ధర్మాంగదుడు సంతానం కోసం పూజలు చేయగా ఆయన భార్య లక్ష్మీ దేవి అనుగ్రహముతో ఒక కూతుర్ని కన్నది. ఆమెకు లక్ష్మి అనే పేరు పెట్టారు. పసిబిడ్డ అయిన లక్ష్మి అనేక గండములను ఎదుర్కొంది. అప్పుడు తల్లితండ్రులు ఆమెకి ''బతుకమ్మ'' అని పేరు పెట్టారు. అప్పటినుండి యువతులు మంచి భర్తను ప్రసాదించాలని కోరుతూ బతుకమ్మను ఆనవాయితీ అయిందట.

**బతుకమ్మ పండుగ.. వివరాలు...**

సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తెలంగాణలో పండుగ వాతావరణం కనిపిస్తూ వుంటుంది. ఈ మాసంలో తెలంగాణ ప్రాంతం అంతా పండుగ కోలాహలంతో కనిపిస్తూ వుంటుంది. ఈ రెండు నెలల్లో వచ్చే అన్ని పండుగలలో బతుకమ్మ పండుగకు ఒక విశిష్టమైన స్థానం వుంది. దసరా పండుగకు ఎంత ప్రాధాన్యం వుందో బతుకమ్మ పండుగకు కూడా అంతే ప్రాధాన్యం వుంది. అయితే బతుకమ్మ పండుగ మాత్రం మహిళలకు సంబంధించిన పండుగ. వర్షాకాలం ముగుస్తూ, శీతాకాలం ప్రవేశిస్తున్న సమయంలో తెలంగాణలోని వాతావరణం మొత్తం పచ్చగా వుంటుంది. ప్రకృతి మాత ఆకుపచ్చ చీర కట్టుకున్నట్టుగా వుంటుంది. చెరువులన్నీ తాజా నీటితో నిండి వుంటాయి. అనేక రకాలైన పూలు రకరకాల రంగుల్లో విరబూసి ఆకట్టుకుంటాయి. వీటిలో గునుక, తంగేడి పూలు ప్రథమ స్థానంలో నిలుస్తాయి. అలాగే సీతాఫలాలు కూడా విరగకాస్తాయి. మొక్కజొన్న పంట కూడా కోతకు సిద్ధమై వుంటుంది. ప్రకృతి రమణీయతతోపాటు రైతులకు కూడా సంతృప్తికరంగా వుండే వాతావరణం తెలంగాణ అంతటా వుంటుంది. ఇలాంటి వాతావరణంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీరిస్తూ బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకుంటారు.

**బతుకమ్మ అంటే సంబరమే సంబరం...**

బతుకమ్మ పండుగకు ఒక వారం ముందు నుంచే ఇళ్ళలో హడావిడి మొదలవుతుంది. వారం రోజుల ముందే పుట్టింటికి చేరుకుని ఆనందోత్సాహాలతో పండుగ సన్నాహాలు చేసుకుంటారు. చిన్న చిన్న బతుకమ్మలు తయారు చేసి ప్రతిరోజూ సాయంత్రం ఆ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడతారు. ఆ తర్వాత చెరువులో బతుకమ్మని నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ పండుగ చివరిరోజు జరిగే వేడుకలను, ఆ వైభవాన్ని చూడటానికి రెండు కళ్ళూ చాలవు. నయన మనోహరకరంగా వుంటుంది ఆ సన్నివేశం. ఆ రోజున పురుషులంతా పచ్చిక బయళ్ళలోకి పోయి తంగేడు, గునుగ, కలువ పూలను కోసుకుని వస్తారు. ఆ తర్వాత ఇంట్లో అందరూ గునుగ, తంగేడు, కలువ పువ్వుల్ని, మరికొన్ని పువ్వుల్ని కలిపి బతుకమ్మను తయారు చేస్తారు. బతుకమ్మలో మిగతా ఎన్ని పూలు వున్నా గునుగ పూలు, తంగేడు పూలదే ఆధిపత్యం వుంటుంది.

**బతుకమ్మ చేసే విధానం....**

గునుగ, తంగేడు పూలతోపాటు మిగతా పూలు ఒక రాగి పళ్ళెంలో వలయాకారంగా పేర్చుకుంటూ వస్తారు. ఒక రంగు పువ్వు తర్వాత మరో రంగు పువ్వును పేరుస్తూ ఆకర్షణీయంగా వుండే విధంగా బతుకమ్మని తయారు చేస్తారు. ఆ తర్వాత తంగేడు పువ్వులను కట్టగా కట్టి వాటి మీద పేర్చుతారు. మధ్యలో రకరకాల పూలను ఉపయోగిస్తారు. ఈ పూల అమరిక ఎంత పెద్దగా వుంటే బతుకమ్మ అంత పెద్దగా, అంత అందంగా రూపొందుతుంది. పూలను చక్కగా పేర్చడం పూర్తయిన తర్వాత బతుకమ్మ మీద పసుపుతో చేసిన గౌరీమాతను పెట్టి చుట్టూ దీపాలతో అలంకరిస్తారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను ఇంట్లోని పూజా గదిలో అమర్చి పూజిస్తారు. ఆ తర్వాత బతుకమ్మని బయటకి తీసుకువచ్చి ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ పాటలు పాడుతారు. ఇలా చాలా సేపు ఆడాక మగవారు వాటిని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా వాయినం అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. తరువాత ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, మొక్కజొన్నలు లేదా వేరుసెనగ లేదా పెసర విత్తనాలను దోరగా వేయించి పిండి చేసి బెల్లం లేదా పంచదార కలిపిన సత్తుపిండి ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుని ప్రసాదంలా స్వీకరిస్తారు. ....

**చివరి అంకం సద్దుల బతుకమ్మ ఆడపడుచుల కోలాహలం...**

బతుకమ్మ వేడుకల చివరి రోజు సాయంత్రం ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, అభరణాలు ధరించి బతుకమ్మను వాకిలిలో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరుతారు. ఐక్యత, ప్రేమతో మానవ హారంలా బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. ఈ జానపద గీతాలు ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి.

చీకటి పడే వేళకి ఆడపడుచులందరూ బతుకమ్మలను తలపై పెట్టుకుని పెద్ద చెరువు గానీ, తటాకంవైపు గానీ ఊరేగింపుగా వెళ్తారు. జలాశయం చేరుకున్న మహిళలు బతుకమ్మలను పాటలు పాడుతూ, ఆడుతూ నీటిలో జారవిడుస్తారు. ఆ తరువాత చక్కెర, రొట్టెతో చేసిన 'మలీద' అనే వంటకాన్ని బంధువులకు పంచిపెట్టి తింటారు. ఆ తర్వాత ఖాళీ పళ్లెం (తాంబళం)తో ఇంటికి చేరతారు.

# సర్వజ్ఞపాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**ఖమ్మం అక్టోబర్ 13(మనం న్యూస్):** ఖమ్మ నగరంలో స్థానిక వి.డి.వోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులు పట్టు వస్త్రాలను ధరించి బాగా ముస్తాబై తంగేడు, బంతి, చేమంతి పువ్వులతో బతుకమ్మలను తయారుచేసి గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ, ఆడుతూ చప్పట్లు కొడుతూ విద్యార్థునులు, ఉపాధ్యాయినులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ వేడుక కనులవిందుగా సాగింది. పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణా స్త్రీలకు అతి ఇష్టమైన, ముఖ్యమైన పండుగ అని, మొదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని, తొమ్మిది రోజులు పాటు బతుకమ్మను ఆడుతారని, తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీనకాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు.



మహిళలకే పరిమితమైన ఈ పండుగ ఒకరి మధ్య ఒకరికి స్నేహభావాన్ని పెంపొందించుకోవటానికి దోహదపడుతుందనీ, ఈ తరం విద్యార్థులకు మన సంస్కృతీ, సాంప్రదాయాలపట్ల గౌరవం, అవగాహన కలిగించుటకు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.